కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 20 సెప్టెంబర్ 2025

## జిల్లా కలెక్టర్ ను కలిసిన జిల్లా నూతన ఎస్పీ

రాజంపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీగా నియమింపబడిన ధీరజ్ కునుబిల్లి శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను రాయచోటి కలెక్టరేట్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే నిషాంత్ కుమార్ రాజధాని లోజరిగిన రాష్ట్ర స్థాయి కలెక్టర్ల సమావేశానికి వెళ్లిన విషయం తెలిసిందే. దీంతో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాయచోటికి వచ్చిన వెంటనే జిల్లా నూతన ఎస్పీ ధీరజ్ కునుబిల్లి కలిశారు. నూతన ఎస్పీని అభినందించారు. అన్నమయ్య జిల్లా శాంతిభద్రతలపై వివిధ అంశాలను చర్చించారు.



## పాఠశాలకు దారేది

ముద్దనూరు సెప్టెంబర్ 19 ప్రభాత వార్త ;

మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు వెళ్లేందుకు ఏర్పడిన కాళీ బాట కంపాలు అడ్డుగా పెరిగాయి. వర్షం పడితే బురదమయంతో పాఠశాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నామని, పందులు,విషపురుగులు,కుక్కలు బెడద ఉంటుందని విద్యార్థులు,తలిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కంప చెట్లు తొలగించి పాఠశాలకు వెళ్లేందుకు రోడ్ ఏర్పాటు చేయాలనీ తల్లిదండ్రులు,గ్రామస్తులు కోరుతున్నారు.



### పరిపాలనలో సమస్య వచ్చిన తర్వాత కాదు...రాకముందే

# క్రియాశీలకంగా పని చేయాలి...

రాజంపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

పరిపాలనలో సమస్య వచ్చిన తర్వాత స్పందించడం కాదు.సమస్య రాకముందే సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా క్రియాశీలకంగా పాలన సాగాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. రాజంపేట నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు నిబద్ధతతో పని చేయాలని కోరారు. శుక్రవారం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సభా భవన్లో రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన తాసిల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు , సర్వేయర్లు, వ్యవసాయం, ఉద్యానవనం, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, అధికారులతో, ఆ శాఖలకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాజంపేట నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశాన్ని ప్రారంభించిన రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన... రాజంపేట నియోజకవర్గానికి సంబంధించిన వివిధ అంశాలను జిల్లా కలెక్టర్కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజంపేట మున్సిపాలిటీకి సంబంధించి డ్రైనేజీ వ్యవస్థ చెత్త సేకరణ ప్రజారోగ్య సిబ్బంది తదితర అంశాలపై రాజంపేట మున్సిపల్ కమిషనర్ తో వివిధ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా పై దృష్టి సారించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లను, శానిటేషన్ సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించుకొని సురక్షితమైన నీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయంపై సమీక్షిస్తూ రాజంపేట నియోజకవర్గం లో పండిస్తున్న వివిధ రకాల పంటలు వాటి విస్తీర్ణత దృష్టి సారించాల్సిన అంశాలపై వ్యవసాయ శాఖ అధికారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యానవన శాఖ గురించి సమీక్షిస్తూ నియోజకవర్గంలో ఎక్కువగా పండిస్తున్న మామిడి, అరటి పంటలపై వివరాలు అడిగి ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలు, ఇతర సమస్యలపై వివరాలను ఉద్యానవన శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పశుసంవర్ధక శాఖ పై సమీక్షిస్తూ నియోజకవర్గంలో పశుసంపద వాటికి వ్యాక్సినేషన్ కార్యక్రమం సరిగా జరుగుతోందా లేదా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. రహదారుల, భవనాలు శాఖలో పెండింగ్ పనులపై వివిధ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలు సమన్వయంతో పనిచేసి రాష్ట్రస్థాయి రహదారులు జాతీయ రహదారులతో కలిసేలా ప్రణాళికల రూపొందించుకొని ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ శాఖలవారు సమన్వయంతో పని చేయాలన్నారు. అదనపు పీహెచ్సీలు అవసరమైన




చోట నివేదికలను తయారు చేసి వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలన్నారు. విద్యాశాఖ పై సమీక్షిస్తూ నియోజకవర్గంలో ఏ ఏ పాఠశాలల్లో ఏ సబ్జెక్టులలో విద్యార్థుల నైపుణ్యత తక్కువగా ఉంది ఎందుకు తక్కువగా ఉంది వంటి ప్రశ్నలు విద్యాశాఖ అధికారిని అడిగారు. సరైన సమాధానం ఇవ్వకపోవడంతో వచ్చే సమావేశానికి పక్కాగా తెలుసుకుని రావాలని సూచించారు. హౌసింగ్ శాఖపై సమీక్షిస్తూ స్టేజ్ కన్వర్షన్, లేఔట్లలో నిర్మాణాలు పూర్తి కాకపోవడానికి కారణాలు తదితర అంశాలను హౌసింగ్ శాఖ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ నీటి సరఫరాపై సమీక్షిస్తూ ప్రస్తుతం చేపడుతున్న వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుపై వివిధ వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖపై సమీక్షిస్తూ ప్రధానమంత్రి కుసుం మరియు ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాలపై వివిధ అంశాలను అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణ పై దృష్టి సారించాలని అని మండలాల ఎంపీడీవోలను ఆదేశించారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ మండలాలలో దృష్టి సారించాల్సిన అంశాల గురించి చెప్పాలని ఎంపీడీవోలను అడగగా సంబంధిత మండలాల ఎంపీడీవోలు వివిధ అంశాలను జిల్లా కలెక్టర్కు వివరించారు.

# రూ 450 కోట్ల నిర్మాణ పనులు

### త్వరలో 25 వేల ఎకరాలకు అందనున్న సాగునీరు

### సీఎం చంద్రబాబు కు విన్నవించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



రాయచోటి నియోజకవర్గంలోని మండలాల పరిధిలో రైతులకు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంచి శుభవార్త తీసుకొచ్చారు. శుక్రవారం అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి దృష్టికి రాయచోటి నియోజకవర్గ రైతుల సమస్యలను తీసుకెళ్లారు. శ్రీనివాసపురం మండిపల్లి నాగిరెడ్డి హంద్రీ నీవా సృజల స్రవంతి మెయిన్ కెనాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రికి మంత్రి వినతి పత్రం అందజేశారు. ఈ క్రమంలో నియోజకవర్గ పరిధిలోని 25 వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా ప్రణాళికలను వివరించారు. ఈ ఆయకట్టు నిర్మాణం పూర్తయితే రాయచోటి, చిన్నమండెం, సంబేపల్లి మండలాల్లోని 25 వేల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాల నిల్వలు పెరుగుతాయని మంత్రి వివరించారు. త్వరలో రూ 450 కోట్ల నిధులతో నిర్మాణ పనులు జరగనున్నట్లు మంత్రి తెలియజేశారు. హంద్రీ-నీవా మెయిన్ కెనాల్ మొదటి విడతలో భాగంగా రూ 450 కోట్ల నిర్మాణ పనులకు త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రిని మంత్రి కోరారు. ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీ-నీవా మెయిన్ కెనాల్ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రికి హామీ ఇచ్చారు. ఈ మేరకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలియజేశారు.

## దివ్యాంగునికి వరించిన మార్కెట్‌యార్డు డైరెక్టర్ పదవి

మదనపల్లె, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



దివ్యాంగుడైన సుబ్రమణ్యంరెడ్డికి మదనపల్లె మార్కెట్‌యార్డు డైరెక్టర్ పదవి వరించింది. గత కొన్నేళ్ళుగా తెలుగుదేశం పార్టీలో దివ్యాంగుడు ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేయడంతో పార్టీ అధిష్టానం అతనని గుర్తించి ఏకంగా మార్కెట్‌యార్డు డైరెక్టర్ పదవిని కట్టబెట్టింది. సాధారణంగా ఉండే వ్యక్తులకు మాత్రమే డైరెక్టర్ పదవులు కేటాయిస్తారు. తెలుగుదేశం పార్టీలో ఓ దివ్యాంగునికి డైరెక్టర్ పదవి రావడం పట్ల పలువురు అభినందిస్తున్నారు. ఇప్పటికే డైరెక్టర్‌గా నియామకమైన దివ్యాంగుడైన సుబ్రమణ్యంరెడ్డిని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, పార్టీ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు, పార్టీలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తోటి దివ్యాంగులు శాలువలు కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న రమేష్ నాయుడు

రాజంపేట, సెప్టెంబర్19 ప్రభాతవార్త



ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలం మల్లికార్జున స్వామిని నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఆలయ పాలక మండలి చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు శుక్రవారం దర్శించుకున్నారు. శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానం బోర్డు చైర్మన్ గా నియమితులైన విషయం తెలిసిన వెంటనే పోతుగుంట రమేష్ నాయుడు మెదటి సారిగా స్వామిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు. రమేష్ నాయుడుకు ఆయనకు ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి నాయకులు హిమగిరి యాదవ్, బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నగని పాపయ్య, బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు గాదుల శ్రీనివాసులు, బిజెపి పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య ప్రాజెక్టుకు 3600 క్యూసెక్కుల వరద

రాజంపేట, సెప్టెంబర్19 ప్రభాతవార్త

అల్పపీడన ప్రభావంతో అన్నమయ్య ఇళ్లలో భారీ వర్షం కురిసింది. రాష్ట్రంలోని జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదయింది. జిల్లాలోని బాహుదా ,పించా, మాండవ్య నదులలో వరద ప్రవాహం కనిపించింది. అన్నమయ్య ప్రాజెక్టుకు ఈ సీజన్లోనే అత్యధికంగా 3600 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. దీంతో ప్రాజెక్టును డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుసూదన్ పరిశీలించారు. మరోవైపు పించా నదికి 1590 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు ఒక గేటు ఎత్తి నీరంతా నదిలోకి లోతట్టు ప్రాంతానికి విడుదల చేశామని ప్రాజెక్టు ఏఈ నాగేంద్ర నాయక్ తెలిపారు. భారీ వర్షాల వల్ల వీరభల్లి మండలంలో రెండు చోట్ల కల్వర్టులు కొట్టుకుపోయాయి. ములకలచెరువులో రాష్ట్రంలోనే అత్యధికంగా 25.6 సెంటీమీటర్ల వర్షపాతం, పెద్దతిప్ప సముద్రంలో 16.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. దీంతో ఈ రెండు మండలాల్లో జల వనరులుదెబ్బతిన్నాయి. అలాగే జిల్లాలోని గాలివీడులో 60. 8, చిన్నమండెం 20, సంబేపల్లి 13.4, టి సుండుపల్లె 46.2 ,రాయచోటి 40.6, లక్కిరెడ్డిపల్లి 5.6, రామాపురం 40.2 , వీరబల్లె 55.4, నందలూరు 10.4, పెనగలూరు 58.6 ములకలచెరువు 25.6 తంబళ్లపల్లె 49.2 ,పెద్దమండెం 69.6 ,కలకడ 15.8, ఖమ్మం వారి పల్లె 12.2, కలికిరి 25.4 ,వాయల్పాడు 32.6, కురబలకోట 28, బి. కొత్తకోట 75.4 మదనపల్లె 28.2, నిమ్మనపల్లె 15.4, రామసముద్రం 29 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. సుండుపల్లె మండలంలో కొట్టుకుపోయిన చెరుకు వాండ్లపల్లె కల్వర్టును టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు, ఆర్ అండ్ బి అధికారులు పరిశీలించారు. తక్షణం మరమ్మతులు చేపట్టి రవాణా పునరుద్ధరించాలని జగన్మోహన్ రాజు సూచించారు.



కొట్టుకుపోయిన చెరుకు వాండ్లపల్లె కల్వర్టు పరిశీలిస్తున్న జగన్మోహన్ రాజు

## ఓటర్ల జాబితాలో అవకతవకలు నిర్మూలించాలి

### కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి

బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 19 ప్రభాత వార్త :



దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా అవతవకలను నిర్మూలించేందుకు మరియు భారతదేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ ఉద్యమంలో భాగంగా, ఏఐసిసి మరియు పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు బద్వేల్ లోని కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి ఆధ్వర్యంలో బద్వేల్ లో ఉన్నటువంటి అన్ని అన్ని మండలాలలో ఈ కార్యక్రమం లో భాగంగా ఒక లక్ష సంతకాలను ఓటర్ వివరాలతో పాటు సేకరించాలని సూచించారు అంతేకాకుండా బద్వేల్ నియోజకవర్గం లో ప్రతి మనిషికి ఒక ఓటు మాత్రమే ఉండే విధంగా ఎలక్షన్ కమిషన్ నిర్ణయం తీసుకునే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు ఓట్ చోర్ గద్దె చోడ్ కార్యక్రమాన్ని కూడా చేయాలని అక్కడున్న ఓటర్ల వివరాలతో పాటు వాళ్ళ సంతకాలను సేకరించాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ అచ్యుతరాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న రామిరెడ్డి , బద్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు భాష , బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నరసింహా, బద్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, కాశినాయన మండల పార్టీ అధ్యక్షుడు పుల్లురు పెద్ద ఖాజవల్లి, గోపవరం మండల పార్టీ అధ్యక్షుడు సాంబయ్య ,బి. కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు గుర్రప్ప , కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసుబ్బయ్య, బాబు, శేఖర్ రెడ్డి, అస్లాం, నాయబ్ రసూల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రిలే నిరాహా దీక్షలు......

ఎర్రగుంట్ల.సెప్టెంబర్19 ప్రభాతవార్త:

కలమల లోని రాయలసీమ ధర్మల్ తాప విద్యుత్ ఉపకేంద్రం కర్మాగారంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం ప్రాజెక్ట్ ఫౌంటెన్ వద్ద నుంచి మెయిన్ గేట్ వరకు కాంటాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహా దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులర్ సమాన పనికి సమాన వేతనం పిఆర్సి 2022 బకాయిల చెల్లింపులు, దీర్ఘకాలిక సమస్యలపై తక్షణమే యాజమాన్యం స్పందించి అమలు చేయాలని కోరారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. యూనియన్ నాయకులు సుబ్బిరెడ్డి, సిఐటియు నాయకులు మోహన్, తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం నాయకులు వీరారెడ్డి,మనోహర్, జగదీశ్వర్ రెడ్డి నరసింహులు, పులి సుధాకర్ రెడ్డి, మనేం పార్థసారథినాయుడు శివ ప్రకాష్ రెడ్డి, ఆంధ్ర రాష్ట్రం పవర్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రామ్ గోపాల్ రెడ్డి సివిఆర్ ప్రసాద్ రెడ్డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కట్టుకున్న భర్తని హతమార్చిన భార్య

### మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త.



భర్త వేధింపులు భరించలేని భార్య, ఆమె తమ్ముడి సాయంతో భర్తని హతమార్చిన సంఘటన ఆలస్యంగా వెలుగులో వచ్చింది. 6 నెలల తర్వాత పోలీసుల విచారణలో హత్య విషయం బయట పడింది. రెండవ పట్టణ పోలీసులు మృతదేహాన్ని పూడి పెట్టిన ప్రదేశాన్ని గుర్తించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి. తనకల్లు మండలం నందివారిపల్లెన చెందిన జరిపిటి రెడ్డప్ప కుమారుడు రామన్న (40, భార్య రమణమ్మ తో కలిసి ఉపాధి నిమిత్తం మదనపల్లెకు వచ్చేసాడు. మదనపల్లి పట్టణం రామారావు కాలనీలో నివాసం ఉన్న వీరు కూలి పనులకు వెళ్లేవారు. మద్యానికి బానిసైన రామన్న రోజు మద్యం సేవించి భార్యతో ఘర్షణ పడేవాడు. అతను సంపాదించిన పైకం కాకుండా, భార్య వద్ద నుంచి లాక్కుని వెళ్లేవాడు. ఈ క్రమంలో మార్చి 12వతేదీ మధ్యాహ్నం పూటుగా మద్యం సేవించి ఇంటికి వచ్చిన రామన్న భార్యతో గొడపవడ్డాడు. దీంతో రమణమ్మ కర్రతో, ఆమె తమ్ముడు ఈశ్వర్ రోకలి బండితో కొట్టడంతో రామన్న మృతి చెందాడు. రామన్న మృతి చెందాలని విషయం తెలుసుకొని మృతదేహాన్ని సంచిలో మూటగట్టి బి కొత్తకోట కస్తూరి పసుపు సమీపంలోని హంద్రీనీవా కాల వద్దకు తీసుకెళ్లి అక్కడ పూడ్చిపెట్టారు. భర్త ఇంటి నుంచి వెళ్లిపోయాడని పలుచోట్ల వెతికిన కనపడలేదంటూ అందరిని నమ్మించారు. మూడునెలల తర్వాత రామన్న సోదరుడు లక్ష్మన్న తన అన్న కనిపించకపోవడంపై వదిన రమణమ్మ. ఆమె తమ్ముడు ఈశ్వర్లపై అనుమానం వ్యక్తం చేస్తూ జూన్ 21న రెండవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు సీఐ రాజారెడ్డి కేసు విచారణ మొదలు పెట్టడంతో నిందితులైన రమణమ్మ. ఈశ్వర్లు పోలీసులకు అందుబాటులో లేకుండా పారిపోయారు. శుక్రవారం వారిద్దరిని అదుపులోకి తీసుకున్న టూటౌన్ సీఐ రాజారెడ్డి విచారణలో మృతదేహాన్ని బి.కొత్తకోటలో పాతిపెట్టిన విషయాన్ని తెలుసుకుని మృతదేహాన్ని వెలికి తీయించారు. రామన్నకు చెందిన దుస్తులు, ఎముకలు మాత్రమే బయట పడటంతో, అక్కడికక్కడే పోస్టుమార్టం నిర్వహించారు.

# ఉల్లి మార్కెటింగ్‌పై ప్రత్యేక దృష్టి : జిల్లా కలెక్టర్

కడప, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:

జిల్లాలో పండించిన ఉల్లి పంటను రైతులకు నష్టం వాటిల్లకుండా మార్కెటింగ్ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం అవసరమైన చర్యలను చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో కలెక్టర్, జేసీ అదితిసింగ్‌తో కలిసి ప్రభుత్వం చేపడుతున్న ఉల్లి పంట కొనుగోలుకు సంబంధించి జిల్లాలోని ఉల్లి ట్రేడర్లతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రస్తుత రైతుల పరిస్థితి దృష్ట్యా ఉల్లి కొనుగోలుపై వారికి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నష్టాల్లో ఉన్న రైతుల నుండి అధిక లాభాలను ఆశించారాదని జిల్లాలోని ఉల్లి ట్రెడర్లకు జిల్లా కలెక్టర్ సూచించారు. నష్టాల బాటలో ఉన్న రైతులకు ట్రేడర్లు ఆర్థికంగా అండగా ఉండాలే తప్ప అధిక డిమాండ్ చేయకూడదని జిల్లా కలెక్టర్ ట్రేడర్లను ఆదేశించారు. రైతులు, వ్యాపారస్తులు ప్రభుత్వంతో సమన్వయంగా మార్కెటింగ్ చర్యలు చేపట్టాలని సూచించారు. అంతేకాకుండా జిల్లాలో ఉల్లి నిల్వకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని మార్క్ ఫెడ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలో రైతులు పండించిన ఉల్లి పంటను మార్కెటింగ్ చేయడంలో ఎదురవుతున్న సవాళ్ళను అధిగమించేందుకు ఎలాంటి చర్యలను అవలంభిస్తే అనుకూలంగా ఉంటుంది ? అనే అంశంపై చర్చించడం జరిగింది. ఎపి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రణాళిక ప్రకారం చర్యలు చేపడుతోందని కూడా తెలిపారు. జిల్లాలోని చాలా ప్రాంతాల్లో ఇంకా ఉల్లి పంట కోతకు సిద్ధంగా ఉందని, ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపత్యంలో పంట దిగుబడిని ఎలా సంరక్షించుకోవాలి ? ఒక్కసారిగా అధిక పంట యార్డులకు చేరితే దాన్ని ఎలా మార్కెటింగ్ చేయాలి ? అనే అంశాలను రైతులు, ట్రేడర్లతో చర్చించి ఉల్లి రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా, నాణ్యతను పరిగణలోకి తీసుకుని ఈ కొనుగోలు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్ర బాబు, జిల్లా మార్క్ ఫెడ్ అధికారి పరిమళ జ్యోతి, మార్కెటింగ్ ఏడి ఆజాద్ వలి, ఉల్లి ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.



# రాయచోటిలో భారీ వర్షంతో విషాదం

### డ్రైనేజీ కాలువలో తల్లి ,బిడ్డ మరో యువకుడు మృతి?

### 8 సెంటిమీటర్ల వర్షందుర్ఘటన పై మంత్రి మండిపల్లి ఆరా

రాయచోటి, సెప్టెంబర్19 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాయచోటిలో భారీ వర్షంతో విషాదం చోటు చేసుకుంది. శుక్రవారం సాయంత్రం 6:00 నుంచి ప్రారంభమైన వర్షం 8:30 వరకు ఎడతెరిపి లేకుండా పడింది. 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. భారీ వర్షంతోయస్ ఎన్ కాలనీ అంగన్వాడీ వెనుకవైపు డ్రైనేజి కాలువ వరద నీటిలో తల్లి, బిడ్డ కొట్టుకుపోయారు. వారిని రక్షించేందుకు మరో యువకుడు ప్రయత్నించి గల్లంతయ్యాడు. వరదలో కొట్టుకుపోయి మృతి చెంది గవర్నర్ ఫంక్షన్ హాల్ వద్ద తల్లి బిడ్డ మరో యువకుడు మృతదేహాలు ఒడ్డుకు చేరినట్లు సమాచారం. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, 108 వాహనాలు. ఈ సమాచారాన్ని తెలిసిన వెంటనే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తక్షణం గల్లంతైన వారిని ఆచూకీ తెలుసుకోవాలని ఆదేశించారు. మరోవైపు ఓ డ్రైనేజీలో స్కూల్ విద్యార్థులతో వెళ్తున్న ఆటో ప్రమాదానికి గురి అయింది .వెంటనే స్థానికులు అప్రమత్తమై చేరుకొని ఆరుగురు విద్యార్థులను కాపాడారు. పూర్తి సమాచారం ఇంకా తెలియలేదు.

## ఈస్ట్ జోన్‌లో పర్యటించిన కమిషనర్ మనోజ్ రెడ్డి



కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:
ప్రతీ ఇంటి నుండి చెత్త సేకరించాలి. మురికి కాలువలలో పూడికలు సకాలంలో తొలగించాలని కడప నగరపాలక సంస్థ కమీషనర్ ఎన్. మనోజ్ రెడ్డి సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. శుక్రవారం కడప మార్నింగ్ విజిట్ లో భాగంగా ఈస్ట్ జోన్ లోని 10 వ డివిజన్ ని సందర్శించారు. ఈ డివిజన్ లో పారిశుద్ధ పనులను గురించి తెలుసు కున్నారు. 4వ డివిజన్ నందు కూడా విజిట్ చేసారు. కార్పొరేషన్ పరిధి లోకి వచ్చే ప్రతీ పల్లెకి ప్రతీ వీధికి క్లాప్ వెహికల్ ని పంపించి చెత్తను సేకరించాలని ఆదేశించారు. ఈ వర్షా కాలం లో ఎక్కడ నీళ్లు నిలవకుండా చూసుకోవాలని సంబంధిత ఇన్స్పెక్టర్ లను ఆదేశించారు. పాత బస్టాండ్ అన్నా క్యాంటీన్ ను సందర్శించారు. ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అలాగే వచ్చిన ప్రతీ ఒక్కరికి భోజనం అందాలని ఆదేశించారు.

## కలెక్టరును కలిసిన ఎస్పీ నచికేత్



కడప క్రైం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:
జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన షెల్కే నచికేత్ విశ్వనాథ్ జిల్లా కలెక్టరు కార్యాలయంలో కలెక్టరు డా.చెరుకూరి శ్రీధర్‌ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## టర్పెంట్ ఆయిల్ తాగి చిన్నారి మృతి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :
నీళ్ల అనుకుని టర్పెంట్ ఆయిల్ తాగి రెండేళ్లచిన్నారి మృతి చెందిన విషాదకర సంఘటన శుక్రవారం జరిగింది. చిన్నారి తల్లి కథనం మేరకు వివరాలిలా వున్నాయి. పట్టణంలోని సైదాపేటలో నివాసం వున్న సాదియా రీలింగ్ కేంద్రంలో కూలీపనులు చేసుకుని జీవనం సాగిస్తోంది. సాదియాకు అలీజా (02) కుమార్తె వుంది. శుక్రవారం నీరుగట్టువారిపల్లెలోని రీలింగ్‌కేంద్రంకు వెళ్లిన సాదియా వెంట కుమార్తెను తీసుకెళ్లింది. అక్కడ అలిజా నీళ్ల అనుకుని, నీళ్లబాటిల్ వున్న టర్పెంట్ ఆయిల్‌ను తాగేసింది. గమనించిన తల్లి హుటాహుటిన ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చింది. చికిత్సలు చేసిన వైద్యులు పరిస్థితి విషమంగా వుందని తిరుపతికి రెఫర్ చేశారు. దీంతో 108 వాహనంలో చిన్నారిని తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమార్తె మృతి చెందటంతో సాదియా కన్నీరుమున్నీరుగా విలపించింది.

## దసరా ఉత్సవాలను పటిష్ట బందోబస్తు

### - జిల్లా నూతన ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:
దసరా ఉత్సవాలను పోలీసు భద్రతల మధ్య ఆలయ కమిటీ, ప్రజల సహకారంతో ఘనంగా నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం ప్రొద్దుటూరుకు ప్రప్రథమంగా డీఎస్పీ కార్యాలయానికి చేరుకొని తన సిబ్బందితో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. అలాగే దసరా ఉత్సవాలను అత్యంత పకడ్బందీగా ప్రజల సహకారంతో ఆలయ కమిటీ సభ్యులతో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. విజయవాడ తరువాత ప్రొద్దుటూరులో కన్యకాపరమేశ్వరిని దాదాపు 3లక్షల మంది పైచిలుకు దర్శించుకుంటారని ప్రజలు, మహిళల భద్రతే తమకు ముఖ్యన్నారు. గతంలో జరిగిన అనుభవాల దృష్ట్యా టపాసులు కాల్చే విషయంలో ఆలయ సిబ్బంది, పోలీసులు కలిసి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నిర్వహించాలన్నారు. ఇప్పటికే పోలీసులకు శిక్షణ, సూచనలు చేశామన్నారు. అమ్మవారిశాల కమిటీ అధ్యక్షులు బుశెట్టి రామ్మోహన్‌రావు కోరిక మేరకు ఆలయ మంత్రోక్షాల మధ్య అమ్మవారిని దర్శించుకున్నారు. డీఎస్పీ భావన, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## మండల టిడిపి అధ్యక్షులుగా కృష్ణారెడ్డి

రాజుపాలెం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:
మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా అర్కటవేముల గ్రామానికి చెందిన కందుకూరి కృష్ణారెడ్డిని తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియామకం చేసింది. మండల తెలుగుదేశం పార్టీ కమిటీని ఏర్పాటు చేసింది. అధ్యక్షులుగా కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా వేల్పుల ప్రతాపుడు, జనరల్ సెక్రటరీగా బీ.వీ కృష్ణారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బోడెద్దుల బాలసుబ్బన్న, జీరెడ్డి శివశంకర్ రెడ్డి, చెమికల అనుశ్రీ లు, సెక్రటరీలుగా కల్లుట్ల మోలాలి, గుడిసె పల్లి ఈశ్వరమ్మ, గంటల మోనాలిసా, ట్రెజరీగా కసిరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు నియామితులయ్యారు. అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ పార్టీ మాపై నమ్మకంతో అధ్యక్ష పదవికి కట్టబెట్టినందుకు తెలుగుదేశం పార్టీకి, ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## జగన్ రాజీనామా చేయాలి

పులివెందుల సెప్టెంబరు 19, ప్రభాత వార్త:



పులివెందుల ఎమ్మెల్యేగా బాధ్యతలను నిర్వర్తించలేన ప్పుడు ఎమ్మెల్యే పదవికి జగన్ మోహన్ రెడ్డి రాజీనామా చేయాలి అని నలభై ఏళ్లుగా పులివెందుల వాసులు అధికారం ఇస్తే ప్రజా సమస్యలు గాలికి వదిలేశారు అని ఇంట్లో కూర్చొని మీడియాతో మాట్లాడేటప్పుడు నీకు ఎమ్మెల్యే పదవి అవసరం లేదు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఇంట్లోనే కూర్చో నిన్ను అడిగేవాడే ఉండడదు అని కూటమి నాయకులు మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరు వెంకటరామిరెడ్డి తదితర టిడిపి నేతలు జగన్ పై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, సీనియర్ నాయకుల తూగుట్ల సిద్దారెడ్డి, హజ్ కమిటీ మెంబర్ మహబూబ్ బాషా, సింగిల్ విండో ప్రెసిడెంట్ ఈశ్వర్ రెడ్డి,పులివెందుల మున్సిపాలిటీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణ చేయడం తగదు

పులివెందుల, సెప్టెంబరు 19, ప్రభాత వార్త:
కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేయడం దారుణమని, చంద్రబాబు నాయుడు తన అస్మదీయుల కోసం పేద ప్రజల పొట్ట కొడుతున్నారని, ప్రైవేటీకరణ చేయడం వలన పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం అవుతోందని వైసిపి నాయకులు కూటమి ప్రభుత్వ చర్యలపై మండిపడ్డారు. శుక్రవారం మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణను నిరసిస్తూ చలో మెడికల్ కళాశాల కార్యక్రమాన్ని వైసిపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. శుక్రవారం పులివెందులలో ప్రభుత్వ మెడికల్ కళాశాల వద్ద వైసీపీ జిల్లా యువజన, విద్యార్థి , సోషల్ మీడియా, వాలంటీర్ విభాగాలు, మరియు అనుబంధ విభాగాలు నిరసన కార్యక్రమం చేశారు. ప్రభుత్వం తీసుకున్న ప్రైవేటీకరణ నిర్ణయానికి ఈ కూటమి ప్రభుత్వాన్ని తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, అంబకపల్లినారాయణస్వామి, హాఫీజ్, పార్నపల్లి కిషోర్, దాసరి చంద్రమోళి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గం మైనార్టీ విభాగం అధ్యక్షుడు ముల్లా బషీర్, మైనార్టీ నాయకులు నూరుల్లా, సోపాల వీర, వీరారెడ్డి, విద్యార్థి విభాగం నాయకులు జస్వంత్ నాని, రామ్ లక్ష్మణ్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు దేవి రెడ్డి ఆదిత్య వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.

## ఇస్కాన్ ఆధ్వర్యంలో కల్చరల్ క్యాంప్

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



కొర్రపాడు రోడ్డులోని ఇస్కాన్ కేంద్రంలో ఈ నెల 24 నుంచి అక్టోబరు 2 వరకు ఇస్కాన్ గోపాల్ ఇ స్కూల్ ఆధ్వర్యంలో దసరా కల్చరల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ ప్రతినిధులు శబరీష్, రామ్మోహన్ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చిన్నారుల్లో బుద్ధి, మానసిక వికాసానికి, భగవద్గీత శ్లోకాలు, ధ్యానం, కథలు, నైతిక విలువలు, ఆటపాటలతో ఈ శిక్షణా తరగతులు ఉంటాయన్నారు. 1వ తరగతి నుంచి 5వ తరగతి, 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు రెండు విభాగాల్లో రోజు ఉదయం 9.45 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. శిక్షణ అనంతరం చిన్నారులకు పోటీలు నిర్వహించి రెండు విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు వేరువేరుగా ప్రథమ బహుమతిగా రూ.5000, ద్వితీయ బహుమతిగా రూ.3000. తృతీయ బహుమతిగా రూ.1000లతో పాటు 10 ప్రోత్సాహక బహుమతులు అందచేస్తామన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 22వ తేదీలోపల తమ పేర్లు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8520027510, 6303474393 నెంబరుకు సంప్రదించాలని కోరారు.

## వాహనదారులు సురక్ష ప్రయాణం చూసుకోవాలి

సుండుపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:



మండలం పరిధిలోని ఇటీవల కురుస్తున్న వర్షాలకు కారణంగా చెరుకువాండపల్లె అయ్యవారి చెరువు కు వరద నీరు చేరడంతో రాయచోటి–పింఛా రహదారిలో ని చెరుకువాండ్లపల్లి దగ్గర ఉన్న వంతెన దెబ్బతిని రాకపోకలు నిలిచిపోయాయి. రహదారి పైగా నీటి ప్రవాహం అధికంగా చేరడంతో వాహనదారుల సురక్షిత ప్రయాణం కోసం తాత్కాలికంగా రహదారిని మూసి వేసామని ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు, వాహనదారులు అప్రమత్తంగా ఉండి ప్రత్యామ్నాయ మార్గాలు వినియోగించుకోవాలని అలాగే పిల్లల తల్లిదండ్రులు పిల్లలను చెరువులు, వాగులు, వంకలు దగ్గరకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## మండలంలో ఎమ్మార్పీఎస్ కమిటీల నిర్వహణ



జమ్మలమడుగు, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకులు ఎమ్మార్పీఎస్ కడప జిల్లా ఇన్‌ఛార్జి గుండాల ఈశ్వరయ్య, ఎమ్మార్పీఎస్ కడప జిల్లా ఇన్‌ఛార్జి ఎం.వెంకటేష్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దముడియం మండల కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కమిటీల్లో మండల అధ్యక్షునిగా బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బాబు, ఉపాధ్యక్షునిగా వీరయ్యను ఎన్నుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు కేఎన్ రాజు, ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు వై.చిన్నయ్య, ఓబులేసు, నాగన్న, దస్తగిరి, సుబ్బయ్య, సహదేవుడు, యంగముని తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షాపుల ద్వారా కొత్త రేషన్ కార్డుల పంపిణీ

కురబలకోట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు నందిరెడ్డిగారిపల్లి పంచాయతీలోని నందిరెడ్డిగారిపల్లి స్టోర్,1006018 నందు సాయంత్రం 4.00 గంటలకు రేషన్ కార్డులు ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ టీడీపీ మండల యువ నాయకులు ఎన్, బాలకృష్ణారెడ్డి, మండల మాజీ కన్వీనర్ గుడే శ్రీనివాసులు, మైనార్టీ బిజెపి మాజీ మండల అధ్యక్షులు రజాక్ భాష, గ్రామ కోఆర్డినేటర్ మహబూబ్ బాషా, సయ్యద్ భాషా, బూత్ ఇచార్జిలు, కేసెస్ కమిటీ నాయకులు టిడిపి కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## చెత్త సేకరించే వాహనాలు ప్రతి ఇంటికి వెళ్లాలి

కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 19 ప్రభాత్వార్త:



రోజు చెత్త సేకరణ చేసే వాహనాలు వారి పరిధిలోని ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ చేయాలని నగర పాలక సంస్థ ప్రజా వైద్యాధికారి సౌదాగిరి రమేష్ శానిటరీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కడప నగరంలో 9, 10 డివిజన్ ల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయినవారిపల్లె నుండి శానిటేషన్ పై ఫిర్యాదు అందిందని ఆ పరిధిలోని శానిటరీ ఇన్స్పెక్టర్ ను కలిసి వచ్చిన ఫిర్యాదు పై శానిటేషన్ మెరుగుపడే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గౌస్ నగర్ లో ఉన్న స్మశాన వాటికలో కంపచెట్లు ఏపుగా పెరగడంతో ఫిర్యాదు అందిందని శానిటేషన్ మరి కొంతమంది వర్కర్లను ఏర్పాటు చేసి అక్కడున్న చెట్లను తొలగించడం జరిగిందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని గోశాలను పరిశీలించి అక్కడున్న డాక్టర్లతో మాట్లాడి తగు సూచనలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో స్కూల్ వాచ్‌మెన్ దుర్మరణం

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :
రోడ్డు ప్రమాదంలో స్కూల్ వాచ్‌మెన్ దుర్మరణం చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె పట్టణశివారులోని బసినికొండ పంచాయితీ నిమ్మనపల్లి రోడ్డులో నివాసం వున్న శ్రీనివాసులు (55) బసినికొండ జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం పాఠశాలలో విధులు ముగించుకుని ద్విచక్రవాహనంలో ఇంటికి వెళ్లుతుండగా బైపాస్‌రోడ్డులోని సాయిబాబ ఆలయం సమీపంలో కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్రీనివాసులును 108 వాహనంలో జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్సలు చేస్తుండగా మృతి చెందాడు. మృతుడికి భార్య అమరావతి, ఇద్దరు పిల్లలు వున్నారు. తాలుకా సిఐ కళావెంకటరమణ ఆదేశాల మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహంను శవపరీక్షల నిమిత్తం మార్చురీకి తరలించారు.

## గెలుపొందిన వారికి బహుమతులు

పోరుమామిళ్ల రూరల్, సెప్టెంబర్ 19ప్రభాతవార్త:
కృష్ణ శారద డిగ్రీ కళాశాల నందు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 10 సంవత్సరాల తర్వాత నీ జీవితం ఎలా ఉండాలని అనుకుంటున్నావనే దానిపై డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించి, ఇందులో ప్రథమ బహుమతి ఎస్. నజిమునిసా, విద్యార్థినికి రావటం జరిగింది. కళాశాల యజమాన్యం చైర్మన్ డాక్టర్ దేశాయ్ మర్కా రెడ్డి, కరస్పాండెంట్ పోతిరెడ్డి నాగార్జున రెడ్డి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేసి అభినందించారు.

## ఎరువు, పురుగుమందు దుకాణాలను తనిఖీ

ముద్దనూరు .సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:



పట్టణ పరిధిలోని ఎరువు, పురుగుమందు దుకాణాలను శుక్రవారం నాడు జిల్లా వ్యవసాయ అధికారి జెడిఎ చంద్రనాయక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు విక్రయించిన ప్రతి వస్తువుకు నగదు బిల్లు ఇవ్వాలని యూరియా కొరత చూపించి అధిక రేట్లకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దుకాణదారులు అధికారుల అనుమతి కలిగిన పురుగు మందులు, ఎరువులను మాత్రమే విక్రయించాలని సూచించారు. అనంతరం రైతు సేవా కేంద్రం, ఏవో కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## జగన్ మోహన్ రెడ్డిది పసలేని వాదన..

వేంపల్లె: సెప్టెంబర్ 19 (ప్రభాత వార్త):



వైకాపా పార్టీకి ప్రతిపక్ష పార్టీ హోదా ఇస్తేనే, తనకు ప్రతిపక్ష నాయకుని హోదా ఇస్తేనే, అసెంబ్లీలో మాట్లాడేదానికి ఎక్కువసేపు మైకు ఇస్తేనే నేను అసెంబ్లీకి వస్తా, లేకుంటే రాను అని జగన్మోహన్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదమని, ఈ వాదనలో పస లేదు, ఇవి చిన్నపిల్లల చేష్టలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ నియమ నిబంధనల ప్రకారం ,సాంప్రదాయాల ప్రకారం మొత్తం అసెంబ్లీ సభ్యుల సంఖ్యలో 10!! శాసనసభ్యులు ఉన్న పార్టీకి ప్రతిపక్ష పార్టీ హోదా ,ఆ పార్టీ ఫ్లోర్ లీడర్ కు ప్రతిపక్ష నాయకుని హోదా ఇస్తారని ,లేకపోతే ఇవ్వరని తులసి రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. ఈ పరిస్థితుల్లో పులివెందుల శాసన సభ్యుడు అసెంబ్లీకి పోయి నియోజకవర్గ సమస్యల మీద మాట్లాడి, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి సమస్యలు పరిష్కరించాల్సింది పోయి అసెంబ్లీకే పోకపోవడం బాధ్యత రాహిత్యం కింద వస్తుంది. ఆ గట్టు నుంటావా నాగన్న ,ఈ గట్టు నుంటావా నాగన్న అన్నట్లు జగన్మోహన్ రెడ్డికి రెండే మార్గాలు ఉన్నాయని తులసి రెడ్డి హెచ్చరించారు. ఒకటి అసెంబ్లీకి పోయి సమస్యల మీద మాట్లడడమా లేక రాజీనామా చేయడమా ఈ రెండే మార్గాలని హెచ్చరించారు. పులివెందుల నియోజకవర్గ ఓటర్‌గా తాను ఈ డిమాండ్ చేస్తున్నట్లు తులసి రెడ్డి పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పై ఈవోకు వినతి

వేంపల్లె :సెప్టెంబర్ 19:(ప్రభాత వార్త)



స్థానిక పట్టణ పంచాయతీలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని జనసేనపార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పిఠాపురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ అన్నారు. శుక్రవారం స్థానిక సమస్యలపై పంచాయతీ ఈవో నాగభూషణం రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఈవో కు శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ స్థానిక పట్టణంలోని మురికి కాలువలు, తడిచెత్త, పొడి చెత్త లను వేసే డస్ట్ బిన్ లు ప్రతిరోజూ శుభ్ర పరచాలన్నారు. ఈగలు, దోమల వల్ల ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా చూడాలని చెప్పారు. అంతే కాకుండా వేంపల్లి టౌన్ నందు ఆవులు రాత్రి, పగలు ఎక్కువగా తిరగడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, దీని వల్ల ఆక్సిడెంట్లకు గురి కాకుండా చూడాలని తెలియజేశారు. ప్రజలకు పరిశుభ్రమైన మంచి నీరు అందిం చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వీధి దీపాలు వెలిగేలా చూడాలని అన్నారు. పంచాయతీ కార్యాలయంలో పని చేసే పారిశుధ్ధ కార్మికులకు ప్రతి నెలా సక్రమం గా జీతాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వేంపల్లి మండల జనసేనపార్టీ యువ నాయకులు నాగ మల్లి కార్జున గంగులయ్య చిన్న కృష్ణారెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

## ఆలయాలలో నాయిబ్రాహ్మణులను నియమించండి..

వేంపల్లి: సెప్టెంబర్ 19 (ప్రభాత వార్త):
వేంపల్లి వృషబాచలేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయాలలో నాయిబ్రాహ్మణులను నియమించాలని భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు తిరుపతి లో దేవాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమీషనర్ కార్యాలయంలో సూపరింటెండెంట్ మల్లికార్జున రెడ్డి ని కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవస్థానంనకు దాదాపు వంద కోట్ల మేర ఆస్తులతో పాటు ఏటా కోటి రూపాయలు ఆదాయం వస్తున్నా సాంకేతిక కారణాలు చూబుతూ గత ప్రభుత్వం తొలగించిందని చెప్పారు. ఆలయాలలో పూజా కార్యక్రమాలలో భజంత్రిలు తప్పనిసరిగా ఉండాలి కాబట్టి తప్పనిసరిగా వారిని విధుల్లోకి తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. అలాగే ఎద్దుల కొండపై గత ప్రభుత్వం హయాంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రాకారం, తూర్పు, పడమర రాజగోపురం పనులు నిలిచిపోయాయని వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేషనల్ కౌన్సిల్ సభ్యులు కే రామచంద్రారెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవి యాదవ్, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రాజారెడ్డి, గణేష్ రెడ్డి హరీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమం

జమ్మలమడుగు, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:




ఎయిడ్స్ నిర్మూలన మరియు నియంత్రణ మండలి మరియు కడప జిల్లా హెచ్ఐవీ ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ మండలి ఆదేశాల మేరకు చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఐఈసీ హెచ్ఐవీ ఎయిడ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమం వివేకానంద జూనియర్ కాలేజీ, జమ్మలమడుగు నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట సుబ్బారెడ్డి, లెక్చరర్స్ సోనియ సుజాత, గౌసియా బేగం, శ్రీనివాసులు, విజయకుమార్, విద్యార్థులు చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది శోభ, భారతి ఈ ప్రోగ్రాంలో పాల్గొనడం జరిగింది. చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ సిబ్బంది శోభ మాట్లాడుతూ హెచ్ఐవీ మరియు లైంగిక సంక్రమించే అంటువ్యాధుల గురించిన సమాచారాన్ని అందించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు 2 నెలల పాటు నాకో నేతృత్వంలో రాష్ట్ర స్థాయి ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. జనాభాలో హెచ్ఐవీ మరియు సుఖ వ్యాధులు (ఎస్టీఐ)ల గురించి పరిజ్ఞానం, అవగాహన పొందించడానికి సురక్షిత పద్ధతులు పాటించడానికి హెచ్ఐవీ ఉన్న వారి పట్ల వివక్ష తగ్గించేందుకు ముందుకొచ్చేలా నాకో ఆదేశాలనుకనుగుణంగా కడప జిల్లాలో అవగాహన కార్యక్రమాల్ని చేపట్టామని తెలిపారు. హెచ్ఐవీ ప్రసార మార్గాలు తెలియజేస్తూ హెచ్ఐవీ ఎలా వస్తుంది, ఎలా రాదు, హెచ్ఐవీ పరీక్షలు ఎక్కడ నిర్వహిస్తారు, హెచ్ఐవీ వ్యాధిగ్రస్థులు చట్టం దృష్టిలో అందరూ సమానమని వారికి 2017 సవర్ణ చట్టం అండగా ఉంటుందని తెలిపారు. హెచ్ఐవీ ఎయిడ్స్ నిర్మూలనలో హెచ్ఐవీ బాధితులకు అందించే సేవలు ఎంతో ప్రాముఖ్యత ఇస్తాయని హెచ్ఐవీ ఎయిడ్స్ పట్ల ప్రజల్లో అవగాహన పెంచి ప్రభుత్వం అందించే సేవలను వాటి ప్రాధాన్యత గురించి తెలిపారు.

## కూటమి సర్కారులో గ్రామీణ రోడ్ల మహర్దశ



సిద్ధవటం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కూటమి ప్రభుత్వానికే సాధ్యమని పలు గ్రామీణ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు సిద్ధవటం మండలంలోని మాధవరం గ్రామ పరిధిలోని పలు రహదారిలో సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టడంతో ఆ ప్రాంత వాసులు ఆనందమైపోయారు గత ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టమని ఎన్నో అర్జీలు సమర్పించి మొరపెట్టుకున్న రోడ్డు నిర్మాణాలు చేపట్టలేదని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ కే సాధ్యమవుతుందని పలువురు తెలిపారు సిసి రోడ్ల నిర్మాణ పనులను శుక్రవారం పంచాయతీరాజ్ ఏఈ నాగరాజు సిసి రోడ్ల నిర్మాణ పనులను తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధవరం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం కొరకు 44 లక్షల రూ, నిధులతో రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని ఆయన తెలిపారు

## ఎస్టీ కార్పొరేషన్ రుణాల కోసం నోటిఫికేషన్ ఇవ్వాలి

ఎడ్యుకేషన్ సెప్టెంబర్ 19 ప్రభాత వార్త:



ఎస్టీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేసి, నిరుద్యోగ యువతీ,యువకులకు స్వయం ఉపాధి కల్పించాలి అని ఎస్టీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్!!డిటిడబ్ల్యుఓ కె. సరస్వతి వినతి పత్రం అందజేశారు..ఈ సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ.2025 2026 వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సబ్సిడీ రుణాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, ఈ రుణాలకు సంబంధించిన నోటిఫికేషన్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, గత 5 సంవత్సరాలుగా ఎస్టీ కార్పొరేషన్ కు సంబంధించిన, సబ్సిడీ రుణాల నోటిఫికేషన్ లేకపోవడం బాధాకరం అని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి గిరిజన, నిరుద్యోగ, యువతీ, యువకులు సబ్సిడీ రుణాల కోసం ఎదురు చూస్తున్నారు, . కానీ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఎన్నికల హామీని అమలు చేయకుండా, నోటిఫికేషన్ విడుదల చేయకుండా, చిత్తశుద్ధి లేకుండా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుంది మండిపడ్డారు, కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, సబ్సిడీ రుణాల నోటిఫికేషన్ విడుదల చేసి గిరిజన, నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్ర బాబు పాల్గొన్నారు.

## 22 నుంచి దసరా ఉత్సవాలు



బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త
మండల కేంద్రంలో వెలిసియున్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దసరా ఉత్సవాలు ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వస్తున్నట్లు ఆర్య వైశ్య అమ్మవారిశాల అధ్యక్షుడు అయ్యపు వెంకటసురేష్ బాబు తెలిపారు. అమ్మవారిశాల నందు ఆర్యవైశ్య సంఘం సభ్యులుచే దసరా ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ 22 వ తేదీ నుంచి నుంచి అమ్మవారు రాజ రాజేశ్వరి, శ్రీ శారద దేవి, శ్రీ భవానీ దేవి, శ్రీ అన్నపూర్ణ దేవి, శ్రీ వనవి హరిణి దేవి, శ్రీ ధనలక్ష్మి దేవి, శ్రీ బాలా త్రిపురసుందరి దేవి, శ్రీ సరస్వతీ దేవి, శ్రీ మహిషాసుర మర్దిని దేవి, శ్రీ గాయత్రీ దేవి, శ్రీ విజయలక్ష్మి దేవి, అలంకారంలో వుంటారని మరియు ఆరోజే గ్రామోత్సవం,షమీ దర్శనం, వసంతోత్సవం అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు వుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుంకు సురేష్ బాబు, కోశాధికారి,దుగ్గి శెట్టి వెంకటేశ్వర్లు, యువజన సంఘం అధ్యక్షుడు యాదాళ్ళ వెంకట సుబ్బయ్య, మహిళ మండలి అధ్యక్షురాలు పబ్బతి లక్ష్మీదేవి, ముచ్చర్ల శేషయ్య,సుంకు పెద్ద సిద్ధయ్య, నాగేశ్వర రావు, సుబ్బారావు, చిన్న సిద్ధయ్య, పబ్బతి నాగేశ్వర రావు, పత్తి వెంకటేశ్వర్లు, అమరావతి బ్రహ్మం, ఆర్యవైశ్య సంఘం మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం దుంగలు స్వాధీనం

కె.వి. పల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



వాహనంతో సహా ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు డీఎఫ్ఓ గురు ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం డిఎఫ్ఓ మీడియాతో మాట్లాడుతూ పీలేరు అటవీ శాఖ సంచార దళ నిఘా విభాగం కార్యాలయానికి గురువారం అందిన రహస్య సమాచారం మేరకు పీలేరు పట్టణం ఎల్లమంద క్రాస్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఇన్నోవా కారులో 5 ఎర్రచందనం దుంగలు తరలిస్తున్న నిందితుడిని కారుతో సహా అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. కారుతో సహా ఎర్రచందనం విలువ రూ.8,24,301 ఉంటుందని అన్నారు. పట్టుబడిన నిందితుడు తమిళనాడు రాష్ట్రానికి చెందిన వ్యక్తి అని చెప్పారు. ఈ దాడిలో ఎఫ్ఆర్ఓ చంద్రశేఖర్, ఎఫ్ఎస్ఓ యోగేష్, ఎఫ్.బి.ఓ రెడ్డి ప్రసాద్, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

केनरा बैंक Canara Bank
सिंडिकेट Syndicate
ఖాతాదారులకు సూచన




శ్రీ మంచాల రాజగోపాలయ్య గారు కెనరా బ్యాంక్ (ముందు సిండికేట్ బ్యాంక్) బద్వేల్ శాఖ నందు 1987 నుండి డైలీ కలెక్షన్ ఏజెంట్ (PIGMY) గా పనిచేసేవారు. తేది: 01.10.2024 నుండి విధుల నుండి నిలిచిపోయినారు. శ్రీ మంచాల రాజగోపాలయ్య గారు కలెక్షన్ ఏజెంట్లుగా ఉన్న ఖాతాదారులకు సంబంధించిన డైలీ కలెక్షన్ లావాదేవీల విషయంలో ఎటువంటి ఆక్షేపణలు ఉన్న నేటి నుండి 30 రోజులలో కెనరా బ్యాంక్ (ముందు సిండికేట్ బ్యాంక్) సీనియర్ మేనేజర్ గారిని సంప్రదించి సరిచూసుకోగలరు. గడువు లోపు ఆక్షేపణలు రాని యెడల శ్రీ మంచాల రాజగోపాల్ గారి కలెక్షన్ ఖాతాదారుల ఖాతాలు సరి అయినవిగా పరిగణించబడును.

సీనియర్ మేనేజర్, కెనరా బ్యాంక్ (ముందు సిండికేట్ బ్యాంక్), బద్వేల్ శాఖ

# ఉద్యోగులకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం

## రణభేరి జాతలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ విమర్శ

బద్వేల్ అర్బన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

ఉద్యోగులకు ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని మరియు ప్రభుత్వం సంస్కరణల పేరుతో విద్యారంగం నిర్వీర్యం చేయడం తగదని యూటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎన్. ప్రసాద్ పేర్కొ న్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై శుక్రవారం యూటీఎఫ్ ఆ ధ్వర్యంలో చేపట్టిన రణజేరి రాష్ట్రవ్యాప్త ప్రచార జాతాలో భాగంగా పట్టణంలో మోటారు సైకిల్ ర్యాలీ స్ డే నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో భాకరాపేట వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ క్షణంలోని బాలుర ఉన్నత పాఠశాలకు చేరుకుని అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలిఏసిందని, ఉద్యోగ, ఉపాధ్యాయు సమస్యలు పరిష్కరించడంలో ఘో రంగా విఫలమైందన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ తమ ధ్యేయమని ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చిన నాయకులు నేడు అధికారం చేపట్టాక ఆ హామీలు ఏమయ్యాయతో తె లపాలన్నారు. యూటిఎఫ్ రాష్ట్ర సహ అధ్యక్షులు సురేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా, జయచంద్రారెడ్డిలు మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ఉ ద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలను చెల్లిస్తామని హామి ఇచ్చి కూటమి ప్రభుత్వం కేవలం 7500 కోట్లు మాత్రమే చెల్లించిందని, ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేర్చే ఉద్యోగులను వి స్మరిస్తే ప్రభుత్వానికి పతనం తప్పదన్నారు. తమ న్యాయమైన సమస్యల కోసం ఈ నెల 25న ఛలో విజయవాడ కార్యక్రమం చేపట్టి భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధా కార్యదర్శులు మాదన విజయ కుమార్ పాలెం మహేష్ బాబు, కె.శ్రీనివాసులు, డీవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బి న్ని, తదితరులు పాల్గొన్నారు.



## పాత పద్ధతినే కొనసాగించాలి

పీలేరు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



పీలేరులో నిరసన తెలుపుతున్న స్టాంపు రైటర్లు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైమ్ కార్డు 2.0 ను రద్దు చేసి పాత పద్ధతినే కొనసాగించాలని దస్తావేజు లేఖరులు డిమాండ్ చేశారు. శుక్రవారం పీలేరు పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు డాక్యుమెంట్ రైటర్లు పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖలో రూపొందించిన ప్రైమ్ కార్డు 2.0 విధానాన్ని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఆస్తులు క్రయ విక్రయదారులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. పూర్వం నుంచి అమలులో ఉన్న డాక్యుమెంట్ విధానాన్ని కాదని ప్రభుత్వం డిజిటల్ కార్డు ప్రైమ్ ద్వారా రిజిస్ట్రేషన్ శాఖలో మార్పులు తీసుకొచ్చి ప్రజలకు అనేక ఇబ్బందులు కలిగిస్తున్నాయని, దాంతో పాటు లేఖరులు, వారి సహాయకులకు కడుపు కొట్టొద్దని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ ఖాదర వల్లి, మురళి, చలపతి, మస్తాన్ సాహెబ్, జాఫర్, నర్సింహారెడ్డి, రాజా, చూడామణి, సత్తార్ సాహెబ్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం

రామాపురం, సెప్టెంబర్19. ప్రభాతవార్త



సర్వేంద్రియానాం నయనం ప్రధానమని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మెన్ భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం డాక్టర్ అగర్వాల్ నేతృత్వంలో ఉచిత కంటి పరీక్షలను స్థానిక కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగర్వాల్ ఉచితంగా శిబిరాన్ని ఏర్పాటు చేసి 400 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వ హించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వ్యవసాయాధికారి ఆకస్మిక తనిఖీ

తొండూరు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



మండలంలోని మన గ్రోమోర్ సెంటర్‌కు జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన తొండూరులోని మన గ్రోమోర్ లో యూరియా మరియు ఇతర ఎరువులను ఫిజికల్ బ్యాలెన్స్ గ్రౌండ్ బ్యాలెన్స్ అన్ని సరిగా ఉన్నాయా లేదా పరిశీలించారు . యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్క రైతు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని సకాలంలో ఈ పంట నమోదు పూర్తి చేయాలని గ్రామస్థాయి సిబ్బందికి తెలియజేశారు. ఈ సమావేశం తొండూరు మండల వ్యవసాయ అధికారి కె రాజు మరియు వ్యవసాయ సహాయకులు సతీష్ కుమార్, గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది.

## విచారణ పారదర్శకంగా నిర్వహించాలి

ఎడ్యుకేషన్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



ఎయిడెడ్ పోస్టుల్లో జరిగిన గోల్మాల్‌లో పారిదర్శకంగా విచారణ చేపట్టాలని విద్యార్థి యువజన ప్రజాకుల సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖధికారి డిఈఓ కార్యాలయంలో డిఈఓ నియమించిన త్రిసభ్య కమిటీకి హాజరై ఎంఈఓలు అయిన వెంకటరామిరెడ్డి, పద్మాలతకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడెడ్ యాజమాన్యం విద్యాసంవత్సరం 2024-25లో ఎయిడెడ్ పోస్టు నియమాకాలు జరిగాయిని, విద్యార్థులు లేని పాఠశాలలకు పోస్టులు మంజూరు చేయించుకొని ఒక్కచోట విధులు నిర్వహించాల్సి ఉండగా మరోచోట విధులు నిర్వహిస్తున్నారని, మతమార్పిడి చేసి బోగస్ సర్టిఫికెట్లు సమర్పించి ఎయిడెడ్ ఉపాధ్యాయులుగా నియమించారన్నారు. కావున ఎయిడెడ్ పోస్టుల అక్రమాల విషయం పై సమగ్ర దర్యాప్తు చేసి బాధ్యులైన క్రిమినల్ కేసులు నమోదు చేసి సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన ప్రజా కుల సంఘ నాయకులు అంకన్న, సుబ్బారాయుడు, జయవర్ధన్, ఆర్ఎన్ రాజా, శివకుమార్, నరసింహ, బాబు, ఓబులేసు, నాగరాజు, జయరాజు, బయన్న, ప్రవీణ్, రాజేంద్రప్రసాద్, జగన్ నాయక్, ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజీనామా చేయాలి

### కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ పూల భాస్కర్ డిమాండ్

రాజంపేట, సెప్టెంబర్19 ప్రభాతవార్త



అసెంబ్లీ వెళ్లి ప్రజా సమస్యలుపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రాజీనామా చేయాలని రాజంపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పూల భాస్కర్ డిమాండ్ చేశారు. అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయి సుమారు మూడు సంవత్సరాలు దాటిపోయిందని, అధికారంలో ఉన్నప్పుడు ప్రాజెక్టు పనులు ప్రారంభించేందుకు ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ఈ దినం వరకు నష్టపరిహారం గత ప్రభుత్వంలో అందించలేదన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రాజెక్టు నిర్మాణం చేస్తాం అంటున్నారే గాని నిర్మాణానికి అంకురార్పణ చేసిన పరిస్థితి లేదనీ, ఎక్కడి రోడ్లు అలాగే ఉన్నాయి, ఇల్లు , సర్వస్వం కోల్పోయి, రోడున పడితే గత ప్రభుత్వం పట్టించుకోలేదనీ, ఈ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదని విమర్శించారు. ప్రభుత్వం దృష్టికి నియోజకవర్గంలో ఉన్న సమస్యలు తీసుకెళ్లి నిలదీసి ప్రజా సమస్యలపై స్పందించాల్సి నటువంటి రాజంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అసెంబ్లీకి వెళ్లారని, మీడియా ముందు మాత్రమే ప్రస్తావిస్తారని, ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రాజంపేటకు వచ్చినప్పుడు మాకు ఓట్లు వేయలేదు, మాకు ఓట్లు వేసి గెలిపిస్తే జిల్లా ఇచ్చే వాడినని పేర్కొన్నారని గుర్తు చేశారు. రాజీనామా చేయండి రాజంపేటకు జిల్లా సాధించుకుంటాం. ముఖ్యమంత్రి వ్యాఖ్యలను రాజంపేట ప్రజలకు మీరు న్యాయం చేసే విధంగా రాజీనామా చేసి ఎన్నికల్లోకి రండి అని చెప్పి పిలుపు ఇవ్వాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాకు ఎక్కువ అవకాశం ఇస్తే మేము అసెంబ్లీకి వస్తాం అని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. 11 మంది అసెంబ్లీకి వెళ్ళ లేనప్పుడు వెంటనే రాజీనామా చేసి, ఒక రెఫరండంగా మళ్ళీ మీరు పోటీ చేయడానికి సిద్ధమైతే ప్రజలు కూడా హర్షిస్తారని పేర్కొన్నారు.

## మంత్రిను సన్మానించిన ఎమ్మెల్యే

మదనపల్లె, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



మంత్రిని సన్మానిస్తున్న దృశ్యం

రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి అచ్చెంనాయుడును శుక్రవారం అసెంబ్లీ సమావేశం అనంతరం మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సమస్యల పట్ల మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తెచ్చారు. మంత్రి సానుకూలంగా స్పందించి నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదెళ్ళ విద్యాసాగర్, నాయకులు రాటకొండ సోమశేఖర్, పూలమురళి, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణ ఆపకుంటే ప్రజాగ్రహం తప్పదు



ప్రైవేటీకరణ ఆపాలని నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు

పీలేరు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ప్రక్రియను ఆపకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని పీలేరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు నీళ్ల భాస్కర్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, మండల వైసీపీ అధ్యక్షుడు పులి శివారెడ్డి అన్నారు. శుక్రవారం తలపెట్టిన చలో మెడికల్ కళాశాల నిరసన కార్యక్రమానికి వాల్మీకిపురం మండలం నుంచి వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ, పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న సత్సంకల్పంతోనే గత వైసీపీ ప్రభుత్వంలో జగనన్న 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను తీసుకువచ్చారని, దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మన రాష్ట్రంలో ఒకేసారి 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేయించిన ఘనత అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మంచి పేరు వస్తుందని దురుద్దేశంతోనే కూటమి పాలకులు రాష్ట్రంలో పిపిపి విధానాన్ని అమలు చేస్తూ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణకు పాల్పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ పాలకులకు పేద, గ్రామీణ విద్యార్థుల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ప్రైవేటీకరణ చర్యలను మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సురేష్ కుమార్ రెడ్డి, చంద్రశేఖర్, నరసింహులు, నాయకులు ఆనంద్, రఘు, రమేష్, లక్ష్మీనారాయణరెడ్డి, చలపతి, విశ్వనాథ, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ పరిశీలన

ఎర్రగుంట్ల. సెప్టెంబర్19 ప్రభాతవార్త:



పట్టణంలోని వేంపల్లి రహదారి సమీపంలో ఉన్న విద్యుత్ కేంద్ర , కార్యాలయాలలో గురువారం తెల్లవారుజామున పడిన ఆకాల వర్షానికి విద్యుత్ కార్యాలయాలు, ట్రాన్స్ఫార్మర్లు నీటిలో మునిగిన కారణంగా శుక్రవారం జిల్లా విద్యుత్ శాఖ అధికారి రమణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ ఆధ్వర్యంలో పరిసరాలను పరిశీలించారు. నీటిలో మునిగిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు విద్యుత్తులో అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని పేర్కొన్నారు. నూతన విద్యుత్ కార్యాలయ భవనాలకు ప్రతిపాదనలు పంపాలని సివిల్ అధికారులను ఆదేశించారు. వర్షాలు పడినప్పుడు ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తెగినట్లు గమనిస్తే ప్రజలు అప్రమత్తమై విద్యుత్ తీగల కు దూరంగా ఉండి సమీప విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, విద్యుత్ ఏఈ లు చంద్ర, హరి, జిలాని, సుమంత్, రామకృష్ణ,సిబ్బంది పాల్గొన్నారు.

## స్వస్థ్ నారి - సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం

సిద్ధవటం సెప్టెంబర్19 ప్రభాతవార్త



టక్కోలు హెల్త్ సెంటర్ లో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ శుభారంభం ఘనంగా జరిగింది. మహిళల ఆరోగ్యాన్ని కాపాడుతూ, కుటుంబాలను సశక్తగా లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, అభియాన్ ప్రాముఖ్యతను వివరించారు. మహిళల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది అని, ప్రతి ఇంటిలో స్త్రీ ఆరోగ్యవంతంగా ఉంటే కుటుంబం సశక్తంగా నిలుస్తుందని ఆయన అన్నారు. అభియాన్ ద్వారా మహిళలకు ఆరోగ్య పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు, పోషకాహారంపై సూచనలు, మరియు తల్లిశిశు సంరక్షణ సేవలు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలోపొన్నోలుకొత్తపల్లి వైద్యధికారి డాక్టర్ రంగలక్ష్మి, సూపవైసరి స్టాఫ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఏయన్ యం మరియు టక్కోలు సచివాలయం సిబ్బంది,హెల్త్ అసిస్టెంట్, ఆశ వర్కర్స్, అంగన్వాడీ వర్కర్స్,ఐసిఆర్పి స్టాఫ్ టక్కోలు హెల్త్ సెంటర్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మూర్ఛవ్యాధిపై 21న ఉచిత మెడికల్ క్యాంపు

మదనపల్లె, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో ఈనెల 21న మూర్ఛవ్యాధిపై మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు వెలుగు స్కూల్ కార్యదర్శి ఎం.ఉదయ్‌మోహన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మెడికల్ క్యాంపుకు విజయవాడకు చెందిన డాక్టర్ న్యూరో సర్జన్ గోపాలం శివ నారాయణ, ఫౌండేషన్ వ్యవస్థాపకుల సహకారంతో ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రెండునెలలకు ఒక్కసారి మూడవ ఆదివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు డాక్టర్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. మూర్ఛవ్యాధితో ఇబ్బందిపడుతున్న వారు ఈ వైద్యశిబిరానికి హాజరై ఎలాంటి ఫీజు చెల్లించకుండా ఉచితంగా పరీక్షలు చేయించుకోవచ్చునన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వైద్యులు హాజరు అవుతారన్నారు. వివరాలకు 77999 96609నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

రామసముద్రం సెప్టెంబర్ 19ప్రభాతవార్త

మండల పరిధిలో అదనపు సబ్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని స్థానిక తహశీల్దార్ అజారుద్దీన్, విద్యుత్ శాఖ డీ.ఈ హరికుమార్ శుక్రవారం పరిశీలించారు. మండలంలోని పెద్దకురప్పలే పంచాయతి మట్లవారిపల్లె గ్రామ సమీపంలోని ప్రభుత్వ స్థలాన్ని,అలాగే నడింపల్లి రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వీరు పరిశీలించారు. ఈ సందర్భంగా డీ ఈ మాట్లాడుతూ రామసముద్రం మండలంలో ప్రస్తుతం ఆరు విద్యుత్ సబ్ స్టేషన్ లు ఉండగా వాటి కింద వ్యవసాయ సర్వీసులు ఐదు వేలు,గృహ సర్వీసులు 13వేలు ఉన్నాయన్నారు. వీటికి సరిపడా విద్యుత్ సరఫరా తక్కువగా ఉండడంవల్ల నూతన సబ్ స్టేషన్ నిర్మించి వ్యవసాయానికి నిరంతరంగా తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ మస్తాన్,అర్ ఐ వశీమ్,విఆర్ఓ రెహమాన్, సర్వేయర్ లు పాల్గొన్నారు

## నియామకాలు చేపట్టి పనిభారం తగ్గించాలి

### కమీషనర్‌కు వినతిపత్రం ఇచ్చిన మున్సిపల్ కార్మికులు

మదనపల్లె, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



కమీషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

మున్సిపాలిటిలో పారిశుద్ధ్య కార్మికుల నియామకాలు చేపట్టి ప్రస్తుం పనిచేస్తున్న కార్మికులకు పనిభారం తగ్గించాలని ఏఐటియుసి నాయకులు, మున్సిపల్ కార్మికులు కోరారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు సాంబశివ, మున్సిపల్ వర్కర్ యూనియన్ జిల్లాన్ల కన్వీనర్ ముభాకర్, పట్టణ కార్యదర్శి తిరుమల,చలపతిలు శుక్రవారం మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ కరోనా సమయంలో పనిచేసిన వారినే కాంట్రాక్టు పద్దతిలో తీసుకోవాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతనాలు చెల్లించాలని, ఏఫ్ నగదు కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులందరికి ఇంటిస్థలాలు మంజూరు చేసి ప్రభుత్వమే ఇళ్ళను నిర్మించి ఇవ్వాలని కోరారు. స్వీపర్లకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దేవా, జానకి, రాధా, నరసింహులు, ఫరీదా తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్ అండ్ గైడ్ యూనిట్ కార్యక్రమం

రామసముద్రం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



జడ్పీ హైస్కూల్‌లో స్కౌట్ అండ్ గైడ్ పిల్లలకు ప్రవేశ పరీక్ష పేపర్ను ప్రధానోపాధ్యాయులు మరియు విద్యాశాఖ అధికారి ఆంజనేయులు విడుదల చేశారు. రామసముద్రం ఉన్నత పాఠశాల నందు స్కౌట్ అండ్ గైడ్ యూనిట్ను కొత్తగా ప్రారంభించడం జరిగింది. ఈ స్కౌట్ అండ్ గైడ్ లో ఉన్నటువంటి విద్యార్థులకు మాస్టర్ నారాయణస్వామి ప్రవేశ పరీక్ష నిర్వహించారు. అదేవిధంగా గైడ్ కెప్టెన్ రమాదేవి విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు సమాజసేవ దేశభక్తి పెంపొందే విధంగా యూనిట్లు ప్రారంభిస్తున్నట్లు తెలియజేయడం జరిగింది. పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థులకు మరియు ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు దేశభక్తితో పాటు సమాజసేవ క్రమశిక్షణ పెంపొందించే విధంగా మెలగాలని అదేవిధంగా మనం నివసిస్తున్న గ్రామానికి మరియు చదువుకుంటున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సమాజంలో నీతి నిజాయితీ ధైర్య సాహసాలతో ఉండాలని పిల్లలకు తెలియజేయడం జరిగింది ఈ యూనిట్ ని చక్కగా నిర్వహించాలని స్కౌట్ మాస్టర్ అండ్ గైడ్ కెప్టెన్లకు నారాయణస్వామి రమాదేవిలకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పిల్లలు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## గ్రామ సేవకుల ధర్నా

పీలేరు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



నిరసన తెలుపుతున్న గ్రామ సేవకులు

పీలేరు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమస్యలు పరిష్కరించాలంటూ పీలేరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో వీఆర్ఏలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పే స్కేల్ అమలు చేస్తూ నామిని విఆర్ఏ లను శాశ్విత వీఆర్ఏలుగా గుర్తించాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించి కారుణ్య నియామకాలతో పాటు సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నినాదాలు చేశారు. అంతేకాకుండా రాష్ట్ర రెవెన్యూ సహాయకుల సంఘం నిర్ణయం మేరకు 20వ తేదీ ఆర్డీవో కార్యాలయం, 22వ తేదీ సంబంధిత జిల్లా కార్యాలయాల ఎదుట ధర్నా చేయుచున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల అధ్యక్షులు కె నాగరత్నం, ఉపాధ్యక్షులు జివి రమణ, కార్యదర్శి ధనలక్ష్మి, ట్రెజరర్ పి ఆంజనేయులు, ఆర్ శ్రీనివాసులు, కె హరి జి రెడ్డప్ప ,జి ఆదినారాయణ, ఎం రవీంద్ర జి హరి, బి నాగరాజా, డి రాజేశ్వరి ,పి జయమ్మ బి.మాధవి, బి మదర్ సాహెబ్ టి రవీంద్ర, కె నాగేంద్ర ,బి మల్లికార్జున ,మనోజ్ ,విష్ణువర్ధన్ ,బి సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## దూదేకుల సుభాన్ బి కాంగ్రెస్ పార్టీలో చేరిక

బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



బద్వేల్ ఆర్ అండ్ బి బంగ్లాలో బద్వేల్ టౌన్‌కు చెందిన దూదేకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దూదేకుల సుభాన్ బి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి ఆమెకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నరు, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి, విజయ జ్యోతి ఈ సందర్భంగా ఎన్.డి.విజయ జ్యోతి మాట్లాడుతూ ఇప్పటినుండి కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేసేందుకు ముందుకు సాగుతామని అంతేకాకుండా బద్వేల్ నియోజకవర్గం లో అన్ని మండలాలకు మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో బూత్ కమిటీలు వేసి పంచాయతీ అధ్యక్షులను నియమించి దగ్గరలో జరగబోయే సర్పంచ్ ఎలక్షన్లలో ప్రతి పంచాయతీలో పోటీ చేయించి గెలిపిస్తామని ఆమె మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ అచ్యుతరాజు, మున్సిపాలిటీ అధ్యక్షుడు నరసింహ, బద్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పుల్లూరు భాష, బి. కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు గుర్రప్ప, కాకినాడ మండల పార్టీ అధ్యక్షుడు ఖాజావల్లి, గోపారం మండల పార్టీ అధ్యక్షుడు సాంబయ్య పాల్గొన్నారు.

## ఆధార్,పట్టాదారు పాసుబుక్ తీసుకురావాలి

చాపాడు. సెప్టెంబర్ 19.ప్రభాతవార్త:

మండలంలోని రైతులందరికీ సరిపడా యూరియా సరఫరా జరుగుతుందని ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారిని దేవిపద్మలత ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సేవ కేంద్రాలలో గాని, ప్రైవేటు డీలర్ల వద్దకు గాని యూరియాకు వచ్చే రైతులు తప్పకుండా వారి యొక్క ఆధార్ తో పాటు పట్టాదారు పాసుపుస్తకం వెంట తీసుకురావాలన్నారు, అలాగే కౌలు రైతులు కౌలు కార్డు లేదా రైతు సేవా కేంద్రంలో ఇచ్చే సర్టిఫికెట్ తీసుకురావాలన్నారు.

## అధికారిక కార్యక్రమాలలో పాల్గొనే అర్హత కొండారెడ్డికి లేదు

### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త




నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డికి పాల్గొని అర్హత లేదని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం తన నివాసంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నికల ముందు తాను చెప్పిన విధంగానే ప్రొద్దుటూరులో వరదరాజులరెడ్డి ఎమ్మెల్యేగా గెలిస్తే ఆయన కుమారుడు నంద్యాల కొండారెడ్డి అధికారం చెలాయిస్తారని తాను తెలిపానని, దానికి కొండారెడ్డి తాను పాలనా వ్యవహారాలలో జోక్యం చేసుకోనని ఆనాడు తెలిపారని, కానీ ప్రస్తుతం ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అనారోగ్యం కారణంగా చూపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించే ప్రతి కార్యక్రమంలోనూ, ఎమ్మెల్యే చేయాల్సిన పలు రకాల కార్యక్రమాలు ఆయనే నిర్వహిస్తున్నారని విమర్శించారు. అధికారులు కూడా ఆయనకు సహకరించడం సిగ్గుచేటన్నారు. అధికార పార్టీకి ప్రభుత్వ అధికారులు వత్తాసు పలకడం సరికాదన్నారు. గతంలో తనపై అసత్య ప్రచారం చేసిన టిడిపి మాజీ ఇంచార్జ్ ప్రవీణ్ కూడా వీటికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు శేఖర్ యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, పట్టణ వైసీపీ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కౌన్సిలర్లు గుర్రం లావణ్య, రాగుల శాంతి, మన్నె సత్యం, బలిమిడి వెంకట లక్ష్మీ, మండల బిసి సెల్ ఉపాధ్యక్షులు నల్లదేసి జంగమయ్య, నాయకులు గంజికుంట ఆంజనేయులు ఎస్టీ సెల్ నాయకులు వనం చిన్న గంగాధర్ పాల్గొన్నారు.

## స్త్రీ ఆరోగ్యం దేశానికి సౌభాగ్యం..

సుండుపల్లె, సెప్టెంబర్ 19,ప్రభాతవార్త:



మండలంలో ని రాయవరం పీహెచ్‌సి పరిధిలోని బెస్తపల్లి నందు డాక్టర్ రూబీనా ఆధ్వర్యంలో స్వస్థ్ నారి స్వాసెక్త్ పరివార్ ప్రోగ్రాము జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30 సంవత్సరాలు వయసు పైపడిన ప్రతి మహిళా బీపీ, షుగర్, నోటి క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్, గర్భశాయ క్యాన్సర్, పరీక్షలు చేసుకోవాలని, తగిన వైద్యము తీసుకోవాలని తెలియజేసారు. మరియు 10-19 సంవత్సరాలు వయసు ఉన్న ఆడపిల్లలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలనియు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలనియు, క్షయ వ్యాధి పరీక్షలు చేయించుకోలనియు, హాస్పిటల్ నందు ఉచితంగా మందులు ఇస్తారని తెలియజేసారు. మానసిక సమస్య లు ఉన్నవాళ్ల పరీక్షలు చేయించుకోని తగిన వైద్యము పొందాలని తెలియజేసారు. ఈ ప్రోగ్రాము నందు ఎంపీహె చ్ ఇ ఒ.వీరనారాయణ, ఎ ఎన్ ఎం మెహరన్ బీ, అమరావతి ఆశాలు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ కవచం 'శక్తి'యాప్

కడప క్రైం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:



జిల్లా పోలీసు యంత్రాంగం మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పాఠశాలలు మరియు కళాశాలల్లో 'శక్తి' యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. శక్తి యాప్ మహిళలు, బాలికల రక్షణకు అత్యవసర పరిస్థితుల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని శక్తి టీం మహిళా ఎస్సై శాంతమ్మ తెలిపారు. ఈ యాప్ యొక్క ప్రాముఖ్యత మరియు దానిని ఎలా ఉపయోగించాలనే దానిపై కడప నగరంలోని ఐటీఐ సర్కిల్‌లో గల సాయిబాబా వర్కింగ్ ఉమెన్ హాస్టల్‌లో ఉంటున్న మహిళలకు వసతి గృహంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శక్తియాప్ డౌన్‌లోడ్ చేసే విధానం వివరించి మొబైల్ ఫోన్లలో డౌన్‌లోడ్ చేయించారు.

### శక్తి యాప్ ఎలా ఉపయోగించాలి

ఏదైనా అపాయం లేదా అనుకోని ఘటన జరిగి ప్రమాదంలో ఉన్నప్పుడు శక్తి యాప్ ద్వారా తక్షణ సాయం పొందవచ్చన్నారు. ఎస్ఓఎస్ బటన్, డయల్ 112కు కాల్ చేసిన కేవలం 10 నిమిషాల్లో మీ చెంతకు పోలీసులు చేరుకొని సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపడతారన్నారు. అత్యవసర సహాయం కోసం డయల్ 100/112, చైల్డ్‌లైన్ 1098, గృహ హింస 181, మహిళ వేధింపులు 1091, సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930, సైబర్ మిత్ర, ప్రతి మహిళా, బాలిక తమ భద్రత కోసం ప్రభుత్వం కల్పించిన చట్టాలను తెలుసుకోవడం ఎంత ముఖ్యమో వివరించి వారిని చైతన్యవంతులను చేశారు. కార్యక్రమంలో హాస్టల్ నిర్వాహకులు, శక్తి టీం సిబ్బంది పాల్గొన్నారు.

## నంది విగ్రహం అపహరించిన దుండగులు


పెండ్లిమర్రి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:



పాతసంగటిపల్లిలోని అతి పురాతన నరసింహ స్వామి గుడి ఆవరణలో వినాయకుడి విగ్రహం ముందు ఉన్న నంది విగ్రహాన్ని గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. ఈవో శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. గుడి వద్దకు వెళ్లి శుక్రవారం సీఐ చల్లని దొర, ఎస్సై మధుసూదన్‌రెడ్డిలు పరిశీలించారు. ఆలయం దాదాపు 600 సంవత్సరాల పైబడినది. ప్రస్తుతం శిథిలావస్థకు చేరడం వలన దీన్ని అదునుగా చూసుకొని గుప్తనిధుల కోసం నంది విగ్రహాన్ని దొంగలించి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

## పోషకాహర వంటల పోటీలు.

చిట్వేలి,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:



చిట్వేలి ఐసిడిఎస్ పరిధిలోని పాత చిట్వేలి గ్రామం నందు శుక్రవారం పోషణ్ మాసోత్సవంలో భాగంగా మూడవ రోజున పురుషుల భాగస్వామ్యంతో పోషకాహార నినాదంతో వంటలు పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీడీపీఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ ఆరోగ్యంలో పోషకాహారాల పాత్ర మరియు కుటుంబ సభ్యుల ప్రాధాన్యతను తెలియపరిచారు. బాలింతలు,గర్భవతులు చిన్నపిల్లల ఆహార విషయంలో ప్రత్యేక విటమిన్లు,ప్రోటీన్లు, ఆకుకూరలు, గుడ్లు పాలతో నిండిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. ఐసిడిఎస్ ద్వారా వారికి అందించే ఆహారాన్ని తీసుకునేలా సిబ్బంది బాధ్యతలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులచే పోషకాహారం పై పాటించవలసిన పద్ధతులను గూర్చి ప్రతిజ్ఞ చేయించారు. వంటల పోటీలలో పురుషులు ఉత్సాహంగా పాల్గొన్న.కార్యక్రమంలో సూపర్వైజర్లు వసుంధరమ్మ, సురేఖ రాణి, విజయ కుమారి మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ ఆస్తులను ఆక్రమిస్తే సహించేది లేదు.

చిట్వేలి,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:

ఆలయ ఆస్తులను ఆక్రమిస్తే సహించేది లేదని ఉమ్మడిగా పరిరక్షించుకుంటామని స్థానిక శ్రీ సోమేశ్వరాలయ కమిటీ ఛైర్మన్ సమ్మెట వీరాంజనేయులు, ఆర్గనైజర్ బొంతల నాగేశ్వరరావు,సభ్యులు రోళ్ల మోహన్ లు అన్నారు. శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు, ధర్మనిధి అఖండ సభ్యుల ఆధ్వర్యంలో ఆక్రమణకు గురైన దేవాలయ స్థలాన్ని యంత్రంతో చదును చేశారు. కంచె ఏర్పాటు చేసి రక్షించుకుంటామన్నారు. కార్యక్రమంలో ధర్మనిధి అఖండ సభ్యులు శివ, నాని, కొనిశెట్టి సుబ్బరాయుడు, కడుమూరి రమణయ్య, నవీన్, తేజ ,మనీ, సురేంద్ర, నరసింహ,వెంకటరత్నం సాయి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లె మెడికల్ కళాశాల ప్రైవేటీ కరణను రద్దు చేయాలి

కళాశాల వద్ద ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ధర్నా.. మెడికల్ కళాశాల వద్ద బైఠాయించి సిఎంకు వ్యతిరేకంగా నినాదాలు

**మదనపల్లె, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :**

మదనపల్లె మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను రద్దు చేయాలంటూ వైసిపి ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీ, నాయకులు కళాశాల వద్ద బైఠాయించి పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైకాపా రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శుక్రవారం మదనపల్లె మెడికల్ కళాశాల వద్ద వైకాపా నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. తొలుత జాతీయ రహదారి నుంచి కళాశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిర్మాణ దశలో ఉన్న మెడికల్ కళాశాల వద్ద బైఠాయించి సిఎంకు వ్యతిరేకగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైకాపా జిల్లా అధ్యక్షులు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిలు మాట్లాడుతూ మెడికల్ కళాశాలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసి నిరుపేదలకు వైద్యం దూరం చేస్తొందన్నారు. గత వైకాపా పాలనలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 10మెడికల్‌కళాశాలలను పిపిపి విధానం ద్వారా ప్రైవేటీకరణ చేయడం భావ్యం కాదన్నారు. పేదలకుసంక్షేమ పథకాలు, ఉచిత వైద్యం పట్టని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై వారు విరుచుకుపడ్డారు. పేదలపై ఎందుకింత కక్ష అంటూ ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ పథకానికి కూడా తూట్లు పొడుస్తున్నారన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేలు దేశాయ్ తిప్పారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డిలు మాట్లాడుతూ చంద్రబాబు హాయాంలో ఇంతవరకు రాష్ట్రంలో ఒక్క మెడికల్ కళాశాల కూడా మంజూరు చేయలేదని, వైకాపా పాలనలో మంజూరైన మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం పేద ప్రజలపై కక్షసాధింపే అన్నారు. ఆసుపత్రులను ప్రైవేటీకరణ చేసి పేద ప్రజలకు ఉచిత వైద్యం అందకుండా చేయడానికి కూటమి ప్రభుత్వం పూనుకొందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచించి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలంటూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, పరిశీలకులు అనీషారెడ్డి, షమీంఅస్లాం, డాక్టర్ అనీల్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ యువ నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ సైనికులు చిప్పిలి మల్లికార్జునరెడ్డి, ఎస్‌టిసెల్ అధ్యక్షులు ఆవుల మల్లికార్జున, దండు కరుణాకర్‌రెడ్డి, వివిఎస్.రెడ్డి, బాలగంగాధర్‌రెడ్డి, అన్నమయ్య, చిత్తూరుజిల్లాలకు చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



మెడికల్ కళాశాల వద్ద ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

## స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్




**కలికిరి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:**

మహిళలు, చిన్న పిల్లలు, ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వై.పవన్‌కుమార్ పిలుపునిచ్చారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రారంభమైన ఆరోగ్య శిబిరాలు శుక్రవారం కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆయన స్వస్థ నారి సశక్త్ పరివారం అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.వై.పవన్‌కుమార్ మాట్లాడుతూ ప్రధాని పుట్టిన రోజును పురస్కరించుకొని ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం సెప్టెంబరు 17వ తేదీ నుంచి అక్టోబరు 2 వరకు నిర్వహిస్తున్నామని వివరించారు. ఆరోగ్యకరమైన మహిళలు, బలమైన కుటుంబాల కోసం ఈ కార్యక్రమాన్ని జరుపుతున్నట్లు తెలిపారు. రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ తల్లి బిడ్డ సేవలు, వయోవృద్దుల ఆరోగ్య పరీక్షలు, కిశోర బాలికల ఆరోగ్య పరీక్షలు, క్షయవాధి స్క్రీనింగ్, మానసిక వైద్య సేవలు, ఆయుష్ సేవలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. పీలేరు ఏరియా ఆసుపత్రి నుంచి చర్మ వ్యాధి నిపుణులు డా.కరీముల్లా, కంటి వైద్య నిపుణులు డా.శ్రీనివాస్ నాయక్‌లు, ఆయుర్వే వైద్యులు డా.విజయచంద్రికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీల వైద్యనిపుణులు డా.ఆశాలత, శస్త్ర చికిత్స నిపుణులు డా.ఉదయ్‌కిరణ్, జనరల్ ఫిజిషియన్ డా.శశికుమార్ రాజు, మత్తు వైద్య నిపుణులు డా.వెంకటేష్, దంత వైద్యులు డా.జబీన్‌లు ఫిజియోథెరపిస్ట్ మురళీ శిబిరంలో తమ సేవలు అందించారు. శనివారం వాయల్పాడులో ఇదే తరహాలో వైద్య శిబిరం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, స్టాఫ్ నర్సులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల విజయనాత్మకత ఇన్స్పైర్ మనాక్ నామినేషన్స్ నమోదును పూర్తి చేయాలి

జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం



**రాయచోటి సెప్టెంబర్ 19 ప్రభతవార్త**

విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే నూతన ఆవిష్కరణల పోటీలాకు సంబంధించి ఇన్స్పైర్ మానక్ నామినేషన్ లను శనివారం సాయంత్రం లోపు పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం ప్రధానోపాధ్యాయులకు, సైన్స్ ఉపాధ్యాయులకు సూచించారు. రాయచోటి పట్టణంలోని డైట్ కళాశాల నందు ఏర్పాటుచేసిన ఇన్స్పైర్ హెల్ప్ డెస్క్ ను ఆయన శుక్రవారం మధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ దసరా సెలవులు వస్తున్నందువలన జిల్లాలోని అన్ని పెండింగ్ పాఠశాలలు శనివారం సాయంత్రము లోపు విద్యార్థులతో ఆన్లైన్లో నామినేషన్ల సమర్పించాలన్నారు. అలా చేయని వారు సెలవులలో జిల్లా విద్యాశాఖ కార్యాలయమునకు వచ్చి నామినేషన్లు సమర్పించాల్సి వస్తుందని తెలిపారు. ఇది కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మండలి మరియు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం అని అన్నారు. 612 తరగతులు చదువుతున్న విద్యార్థులలో దాగి ఉన్న అన్వేషణాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలన్నీ ఇప్పటివరకు నామినేషన్లు పూర్తి చేశాయని,ప్రైవేటు యాజమాన్య పాఠశాలలో కొన్ని మిగిలి ఉన్నాయని ఆ పాఠశాలలు కూడా శనివారం సాయంత్రం లోపు ఇన్స్పైర్ నామినేషన్ల నమోదును పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, సైన్స్ రిసోర్స్ పర్సన్ రంజిత్ నాయక్ పాల్గొన్నారు.

## హక్కులను సద్వినియం చేసుకోవాలి



**కడప కార్పొరేషన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**

రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు మనకు ఆయుధం వంటిదని, హక్కుల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని, పౌరులందరూ సద్వినియోగం చేసుకోనీ సమాజా హితానికి ఉపయోగపడుతుందని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (హెచ్ ఆర్ పి సి ఐ) నేషనల్ చైర్మన్ తల్లూరి ప్రసన్న కుమార్ అన్నారు. 2016లో హెచ్ ఆర్ పి సి ఐ ను స్థాపించామన్నారు. స్వేచ్ఛగా జీవించడానికి రాజ్యాంగం ఇచ్చిన హక్కుల గురించి అవగాహన కల్పిస్తున్నామని, డిసెంబర్ లో ప్రోగ్రామ్స్ నిర్వహిస్తామని చెప్పారు. శుక్రవారం కడప ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియంలో హెచ్ ఆర్ పి సి ఐ కడప ఉమ్మడి జిల్లాల ఆర్గనైజర్ డేవిడ్ కళ్యాణ్ రాజు ఆధ్వర్యంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రముఖులకు సన్మానాలు చేశారు. ఈ సందర్భంగా హెచ్ ఆర్ పి సి ఐ జాతీయ చైర్మన్ తల్లూరి ప్రసన్నకుమార్, జాతీయ మహిళా చైర్మన్ మాధవిలత, పోతన శక్తిపీఠం అధ్యక్షులు డా. పసుపులేటి శంకర్, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సి రవీంద్రనాథ్, అన్నమాచార్య పీజీ కాలేజ్ డా. డిజె సమతా నాయుడు లు మాట్లాడుతూ అందరికీ రక్షణ కవచంగా హెచ్ ఆర్ పి సి ఐ పనిచేస్తుందని చెప్పారు. సమస్యలున్నవారు సంప్రదిస్తే న్యాయ పరిష్కారమార్గాలు చూపుతామన్నారు. కార్యక్రమంలో హెచ్ ఆర్ పి సి ఐ మహిళా చైర్మన్ అన్నపురెడ్డి రాణమ్మ, లీగల్ చైర్మన్ వినయ్ కుమార్, రీజినల్ చైర్మన్ పులి శ్రీనివాస్, స్టేట్ చైర్మన్ లు పి. సందీప్, గురుమూర్తి, వైస్ చైర్మన్ చాన్ బాష, స్టేట్ లీగల్ సెల్ చైర్మన్ భాస్కర్, స్టేట్ ఉమెన్ చైర్ పర్సన్ డా. ఉమాదేవి, స్టేట్ చైర్మన్ హుస్సేన్ రెడ్డి, కర్నూలు జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్, కోటిరెడ్డి ఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ సలీం భాష, మోటివేషనల్ స్పీకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## దోమలను లార్వా దశలోనే నిర్మూలించాలి

**ముద్దనూరు.సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**



మండలంలోని కోడిగాండ్లపల్లె గ్రామాన్ని జిల్లా వైద్య అధికారి నాగరాజు, జిల్లా మలేరియా అధికారి మనోరమ శుక్రవారం గ్రామంలో పర్యటించారు. జ్వరాలు ప్రబలడంతో గ్రామంలో వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు వైద్యశిబిరాలు నిర్వహించి, విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించి జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గ్రామంలో పర్యటించి విష జ్వరాలపై తగు సూచనలు సలహాలు చేసి గ్రామం చుట్టూ ఉన్న నీటి గుంతలలో గంబుజియ చేపలను వదిలారు. గంబుజియ చేపలు దోమలను లార్వాదశలోనే తిని విషపూరిత దోమల వృద్ధి నశింపజేస్తాయని, ప్రజలు కూడా ఎప్పటికప్పుడు నీటి తొట్టెలను శుభ్రపరచుకొని ఎక్కువ రోజులు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏపడామోలజిస్ట్ ఖాజామోద్దీన్, స్థానిక వైద్యాధికారులు శ్రీకాంత్, డాక్టర్ కరిష్మా ,సహాయ మలేరియా అధికారి వెంకట్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ ప్రసాద్ యాదవ్, సబ్ యూనిట్ అధికారి లక్ష్మయ్య, రామారావు ఆరోగ్య కార్య కర్తలు జైకుమార్, ఖరీముల్లా, విక్టోరియా ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై సమీక్ష



**రాజుపాలెం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఈఓపిఆర్డి షాకీర్ అలీ ఖాన్ అధ్యక్షతన జమ్మలమడుగు డివిజన్ అభివృద్ధి అధికారి రామాంజనేయులు రెడ్డి గ్రామ సచివాలయాల అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా నిర్వహించాలని, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు పైన సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండల వ్యాప్తంగా సంక్షేమము, అభివృద్ధి సక్రమంగా జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయాల అధికారులు సిబ్బంది, మండల స్థాయి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ఆర్ఎంపి క్లినిక్‌లు సీజ్

**దువ్వూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న 4 ఆర్ఎంపి క్లినిక్ లను డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మల్లేష్ ఆధ్వర్యంలో శుక్రవారం సీజ్ చేశారు. దువ్వూరులోని పలు ఆర్ఎంపి క్లినిక్ లపై ఫిర్యాదులు రావడంతో డిప్యూటీ డిఎంహెచ్ఓ మల్లేష్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా పలు ఆర్ఎంపి క్లినిక్ లలో మోతాదుకు మించి మందులు వాడుతున్నారని, పెయిన్ కిల్లర్స్, యాంటీ బయోటిక్స్, సెలైన్ బాటిళ్లు, స్టెరాయిడ్ ఇంజక్షన్లు వంటి వాటిని కనుగొన్నారు. దీంతో నిబంధనలు అతిక్రమించి క్లినిక్ లు నడుపుతున్నారని, అర్హతలు లేకున్నా వైద్య సేవలు అందిస్తూ రోగులకు ప్రమాదకరంగా మారుతున్నారని గుర్తించి వాటిలోని వైద్య సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఆర్ఎంపీ డాక్టర్లు తమ పరిమితులకు మించి చట్ట విరుద్ధంగా రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని స్పష్టంగా బయట పడింది. సరైన అనుమతులు, అర్హతలు లేకుండా ఇలాంటి వైద్యం చేయడం ప్రమాదకరమని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంగించే క్లినిక్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందులో భాగంగా 4 క్లినిక్ లకు బీగాలు వేసి అందులోని వైద్య సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వీటిపై నివేదికలను జిల్లా వైద్యాధికారికి అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో మంచి వసతులు ఉన్నాయని, ప్రస్తుతం వైద్య పరీక్షల నిమిత్తం ల్యాబ్ లలో ఆధునికరమైన పరికరాలు కూడా ఏర్పాటు చేశారని వీటి ద్వారా మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి రకమైన సులభంగా చేసుకోవచ్చు అన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు వైద్యులు అందుబాటులో ఉంటారని అనంతరం వైద్య సిబ్బంది కూడా ఉంటారని వీటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజగోపాల్, శివ గంగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## పాడిని సంరక్షించి ఆర్థిక అభివృద్ధి సాధించండి




**పీలేరు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :**

పాడి రైతులు తమ పాడి పశువులను సంరక్షించి తద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని మదనపల్లె పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కోటకొండ లో జాతీయ పశువ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ సుమిత్ర, తంబళ్లపల్లె మండల పశు వైద్యాధికారి విక్రంరెడ్డి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరంలో 186 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు, 210 పశువులకు బ్యూటాక్స్ పిచికారి, 27 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, 56 దూడలకు నట్టల నివారణ మందు తాగించడం జరిగింది. ఈ సందర్భంగా డిడి మాట్లాడుతూ నేడు పాడి రైతులకు పశువుల పోషణ, గొర్రెల పెంపకం ప్రధాన జీవనోపాధి గా నిలిచిందని పాడి రైతులు సకాలంలో తమ పశువులకు సకాలంలో చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో పశు వైద్య సిబ్బంది హేమాపతిరెడ్డి, కోటకొండ నాయకులు చిన్నరెడ్డప్ప, రాజేష్‌రెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు పట్టణ నూతన కమిటీ నియామకం

**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**





ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ పట్టణ నూతన కమిటీని నియమిస్తూ రాష్ట్ర శాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రొద్దుటూరు పట్టణంలో కొన్ని సంవత్సరాలుగా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ బీసీలలో మంచి గుర్తింపు పొందిన చల్లా రాజగోపాల్ యాదవ్ కు టిడిపి పట్టణ అధ్యక్షులుగా నియమించారు. ఉపాధ్యక్షులుగా మైనారిటీ కి చెందిన మాజీ కౌన్సిలర్ ఖలీల్ భాష ప్రధాన కార్యదర్శిగా వాల్మీకి బోయ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా గంజికుంట ఆంజనేయులు దేరంగుల అంజనమ్మ భాష షేక్ కార్యదర్శులుగా కేశపల్లె పరమేష్ గుండ్ల దుత్తి రాజసింహారెడ్డి ప్రొద్దుటూరు విజయ సింహుడులను నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు మాట్లాడుతూ తమను గుర్తించి తెలుగుదేశం పార్టీ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులుగా నియమించిన అధినాయకులు నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ లకు, సహకరించిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డికి మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఎస్సారైటీ విద్యార్థులకు ఉద్యోగాలు



**ప్రొద్దుటూరు, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:**

సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో చెన్నైకి చెందిన ప్రముఖ కంపెనీ టీవీఎస్ బ్రేక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు గ్రాడ్యుయేట్ ట్రైన్ ఇంజిఈరు ఉద్యోగాలకు ఫైనల్ ఇయర్ ఈసీఈ అండ్ ఈఈఈ వారు 15 మంది, ఈసీఈ నందు 13 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఎంపికైన వారికి ఏడాదికి రూ.3లక్షల వేతనం ఇవ్వడం జరుగుతుందని టీపీవో సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి, హెచ్‌ఓడీలు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## మహిళలు, పిల్లల ఆరోగ్య రక్షణకే ప్రత్యేక వైద్య శిబిరాలు



**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :**

పట్టణ ఆరోగ్య కేంద్రం, టిబి రోడ్ నందు"స్వస్త్ నారి స్వసక్త్ పరివార్ అభియాన్" ప్రోగ్రామ్ ను శుక్రవారం మున్సిపల్ కమీషనర్ రవి చంద్రారెడ్డి, ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాగీత, డా వరుణ్ కుమార్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు మరియు పిల్లల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు రెండు వారాలపాటు జరుగుతాయని, మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలు ఎవనగా మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచడం, మహిళలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం, పోషకాహారాన్ని ప్రోత్సహించడం, కుటుంబాలను స్వశక్తి చేయాలని, ఈ కార్యక్రమం యొక్క లాభాలు ఏమనగా మహిళ ఆరోగ్యం బలపడితే కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుంది,తల్లి ఆరోగ్యంగా ఉంటే తన పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారని, మహిళా శక్తి సమాజ శక్తికి పునాది అవుతుందన్నారు. ఈ కార్యక్రమం యొక్క నినాదాలు ఏమనగా తల్లి ఆరోగ్యం పిల్లలకు బలమైన భవిష్యత్తు,స్త్రీ శక్తి కుటుంబానికి సంతోషం,ఆరోగ్య అవగాహనసమాజాభివృద్ధి, ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి ఆధారం,ఆరోగ్యవంతమైన స్త్రీ అభివృద్ధి చెందిన సమాజానికి ఆధారం అని ఈ కార్యక్రమంలో అన్ని రకాల స్పెషలిటీ వైద్య చికిత్సలు చేస్తున్నామని, రక్త పోటు, మధుమేహం, నోటి క్యాన్సర్. మరియు గర్భాశయ క్యాన్సర్లను, మహిళలు మరియు కిశోర బాలికలలో రక్తహీనతను గుర్తించి తగిన చికిత్సలను చేయడం, గర్భవతులను పరీక్షించి సరైన పోషకాహారం ఆవశ్యకతను తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్స్, వైద్యధికారి హిమబిందు, ఆప్తాల్మిక్ అధికారి కేజె రఘురాం రెడ్డి బిజెపి పట్టణ అధ్యక్షులు నరేంద్ర, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, డిపియంఓ శంకరయ్య, సిఓ సుబ్బారెడ్డి, సూపర్‌వైజర్ రాజారత్నం, అంగన్వాడీ సూపర్ వైజర్ శాంతకుమారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ

**రామసముద్రం, సెప్టెంబర్19 ప్రభాతవార్త**

రామసముద్రం మండల కేంద్రం 222,పెద్దకురప్పల్లె 222,నడింపల్లె 222 రైతులకు శుక్రవారం మండల వ్యవసాయ అధికారి జాఫర్ యూరియాను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులకు పారదర్శకంగా అవసరమైన యూరియాను అందిస్తున్నామని,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## నూతన స్మార్ట్ రైస్‌కార్డుల పంపిణీ



**సుండుపల్లె, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తిమ్మసముద్రం, పెద్ద బలిజిపల్లె గ్రామాలలో కొత్తగా ప్రభుత్వం ఇచ్చేటువంటి స్మార్ట్ రేషన్ కార్డులను రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి చమర్తి. జగన్మోహన్ రాజు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమం అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని ఈనేపథ్యంలోనే రేషన్ సరఫరాలో అవినీతి అక్రమాలను నియంత్రించేందుకు రాష్ట్రవ్యాప్తంగా క్యూఆర్ కోడ్ తో కూడిన స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.రేషన్ వ్యవస్థలో అవినీతి,అక్రమాలను నియంత్రించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రేషన్ వ్యవస్థను సంస్కరించడంపై దృష్టి పెట్టిందన్నారు.పేదలకు అందాల్సిన రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా పలు చర్యలు తీసుకుంటుందని,చౌక ధరల దుకాణాల్లోని సరుకులు తీసుకునే విధానాన్ని తిరిగి ప్రారంభించిందని,కొత్త రేషన్ కార్డులతో పాటు క్యూఆర్ కోడ్ తో కూడిన స్మార్ట్ రైస్ కార్డులను కూడా ప్రవేశపెట్టిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ మహబూబ్ చాంద్, డిప్యూటీ తాసిల్దార్ వినీత్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జ్యోతిర్మయి, మండల అధ్యక్షుడు కల్లేరెడ్డప్ప, ప్రసాద్ రాజు, టిడిపి సీనియర్ నాయకుడు మాజీ మండల అధ్యక్షుడు శివకుమార్ నాయుడు, జనసేన నాయకురాలు రెడ్డి రాణి, తిమ్మసముద్రం టిడిపి అధ్యక్షుడు శివయ్య, వీఆర్వో వెంకటసుబ్బయ్య, వీఆర్ఏలు కూటమి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు,కూటమి నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గర్భిణీలకు సీమంతం



**తొండూరు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :**

మండలం లోని మల్లెల గ్రామంలో స్వస్థ నారి సశక్తి పరివార్‌లో బాగంగా డాక్టర్ రేష్మా ఆధ్వర్యంలో గ్రామ ఆరోగ్య కేంద్రం మల్లెల గలూర్ యందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ రజియా బేగం ప్రారంభించారు. ఈ శిబిరంలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అన్నిరకాల జబ్బులకు చికిత్స అందచేశారు. 8 వ పోషక మాసం సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది పోషకాహార ప్రదర్శన శాల ద్వారా పోషకారం గురించి అవగాహన కల్గించి గర్భవతులకు శ్రీమంతం నిర్వహించారు గర్భవతులు సుఖప్రసవం కొరకు ముందస్తు జాగ్రత్తలుల, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ రేష్మా తెలిపారు. వ్యాధుల నియంత్రణ, గురించి ఈ శిబిరంలో కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, డిప్యూటీ సూపర్వైజర్ శశికళ,గ్రామ కమ్యూనిటీ అధికారినిలు ప్రసన్న సోమేశ్వరీ, ఆరోగ్యకార్య కర్తలు నాగేశ్వరమ్మ, అంజలి, షాహనాజ్ ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికల్లో ఆదిత్య విద్యార్థులకు ఉద్యోగాలు




విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**మదనపల్లె, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :**

పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం బెంగుళూరుకు చెందిన ఎంకోర్‌టెక్ అకాడమి ప్రైవేట్ లిమిటెడ్ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో పదిమంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు వార్షికవేతనం"రూ.3లక్షలు ఉంటుందని హెచ్‌ఆర్ మేనేజర్ ప్రసాద్ తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాముడు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంటు అధికారి మనోజ్‌కుమార్, వివిధ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధులు సమాజానికి విలువైన వనరులు





వృద్ధులకు ఆరోగ్య సూత్రాలు సూచనలు సలహాలు చేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

**పీలేరు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :**

వృద్ధులు మనకి మరో బాల్యంగా భావించి వారికి సంపూర్ణ మద్దతు ఇవ్వడం మన విధి అని తలపుల పిహెచ్‌సి వైద్యాధికారి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం స్వస్త్ నారీ,సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ముడుపుల వేములలో వయో వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వివరిస్తూ వయో వృద్ధులకు ఆరోగ్య, మానసిక, శారీరక, సమస్యలతో పాటు మార్పులు సహజమని, అందుకు అనుగుణంగా వీరికి వ్యక్తి, కుటుంబము మరియు సమాజము సంపూర్ణ మద్దతునిచ్చి వారికి ప్రతి అంశంలో అండగా నిలబడాల్సిన అవసరం ప్రతి ఒక్కరూ దయతో గమనించకని, వీరు సమాజానికి విలువైన వనరులని, వీరి సూచనలతో విలువలతో కూడిన సమాజం సాధ్యమని డాక్టర్ వివరించారు. జీర్ణమయ్యే పౌష్టికాహారం, సమయానికి మందు మాత్ర,నేనున్నాను నీకేం కాదనే భరోసా కుటుంభ, సమాజ బాధ్యతని చంద్రశేఖర్ వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కొండయ్య, శ్రీనివాసులు, ఏఎన్ఎం వసుంధర, లక్ష్మి, సిహెచ్ఓలు. నాగముత్యం. లావణ్య, ఆశాలు ప్రజలు పాల్గొన్నారు.

## మండల టిడిపి అధ్యక్షుడుగా సీతంపల్లి చంద్ర

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :**



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం ప్రొద్దుటూరు రూరల్ మండల టిడిపి కమిటీని శనివారం ప్రకటించారు. ప్రొద్దుటూరు రూరల్ మండలం టిడిపి అధ్యక్షునిగా పేట చంద్రశేఖర్( సీతంపల్లి చంద్ర ), ఉపాధ్యక్షులుగా కొరటాల వెంకట సుబ్బారెడ్డి, జనరల్ సెక్రటరీగా హసీనా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా విన్నపూస చంద్రమోహన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వెంకటరమణారెడ్డి, చెంద్రాయుడు, సెక్రటరీలుగా సౌభాగ్యమ్మ, మంగ దొడ్డి చిన్న బాలయ్యలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చంద్ర, ఉపాధ్యక్షుడు కొరటాల వెంకటసుబ్బారెడ్డి, కమిటీ సభ్యులు టిడిపి అధిష్టానానికి, ఎమ్మెల్యే వరద రాజులరెడ్డికి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.